జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 14 సంచిక 338 విశాఖపట్నం | సోమవారం 23 ఆగష్టు 2021 | 8 పేజీలు | వెల : 5.00

# వక్ఫ్ ఆస్తులకు....
# రక్షణ కవచం



- ఇప్పటికే 3,772 మసీదులు, దర్గాల ఆస్తులకు జీపీఎస్ మ్యాపింగ్ పూర్తి
- మరో 1,206 వక్ఫ్ భూముల మ్యాపింగ్‌కు కసరత్తు
- రీ సర్వేతో వక్ఫ్ బోర్డు ఆస్తుల గుర్తింపు
- అక్రమార్కుల చెరలో ఉన్న 495.80 ఎకరాలు స్వాధీనం

అమరావతి,ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు సర్కార్ నడుంబిగించింది. ఇప్పటికే రీసర్వే ద్వారా గుర్తించిన ఆస్తులను కాపాడటంతోపాటు అన్యాక్రాంతమైన వాటిని స్వాధీనం చేసుకుంటోంది. ఇందుకు ప్రభుత్వం సాంకేతిక పద్ధతులను అనుసరిస్తోంది. ఈ నేపథ్యంలోనే మైనార్టీ శాఖ పర్యవేక్షణలో రెండో విడత రీసర్వే ఇటీవల మొదలైంది. వక్ఫ్ బోర్డు గుర్తింపు పొందని మసీదులు, వాటికి చెందిన స్థలాలు, గుర్తింపు పొందిన మసీదుల ఆస్తులను రీసర్వే ద్వారా అధికారులు గుర్తిస్తున్నారు. ఇప్పటివరకు రీసర్వే పూర్తయిన కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు 3,674 వక్ఫ్ ఆస్తులను అధికారులు గుర్తించారు.

సర్వే చేసిన వాటిలో 3,295 వక్ఫ్ ఆస్తులకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు కర్నూలు, పశ్చిమగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో దాదాపు 223 వక్ఫ్ భూములు, 3,772 మసీదులు, దర్గాల ఆస్తులకు జీపీఎస్ మ్యాపింగ్‌ను పూర్తి చేశారు. తద్వారా ఆ ఆస్తులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. మరో 1,206 వక్ఫ్ భూములు, 69 వక్ఫ్ సంస్థలకు అనుబంధ ఆస్తుల మ్యాపింగ్‌కు కసరత్తు జరుగుతోంది.

వక్ఫ్ భూముల పరిరక్షణకు రీ సర్వే కొనసాగుతోంది..

ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ భూముల పరిరక్షణకు రీ సర్వే కొనసాగుతోంది. కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఇప్పటికే రీ సర్వే పూర్తి చేశాం. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుతోపాటు పలు జిల్లాల్లో రీ సర్వేను కొనసాగించేలా చర్యలు చేపట్టాం. రీసర్వేను వేగంగా పూర్తి చేసి అన్యాక్రాంతమైన వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకుంటాం. జియోఫెన్సింగ్ ఏర్పాటును వేగంగా చేపట్టేలా అధికార సిబ్బందిని సమాయత్తం చేశాం. రాష్ట్రంలో 30 మసీదులు, దర్గాలకు చెందిన 495.80 ఎకరాల వక్ఫ్ భూములను అక్రమార్కుల చెర నుంచి స్వాధీనం చేసుకున్నాం.

– గంధం చంద్రుడు, కార్యదర్శి, మైనార్టీ సంక్షేమ శాఖ

## మహిళలకు జగన్ రాఖీ పండుగ శుభాకాంక్షలు



అమరావతి,ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ట్విటర్ వేదికగా ఆయన స్పందిస్తూ.. "ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగాల పరంగా దేశచరిత్రలోనే మహిళా సాధికారత విషయంలో ఎవ్వరూ వేయనన్ని ముందడుగులు వేసిన ప్రభుత్వంగా... రాష్ట్రంలోని ప్రతి అక్కకూ, ప్రతి చెల్లెమ్మకూ, ప్రతి అమ్మకూ, నా మేనకోడళ్లు అందరికీ రాఖీ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

## బీసీ మహిళకే ముఖ్యమంత్రి ఎజెండాతో ఉద్యమ రూపకల్పన చేసిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

### కేడర్ క్యాంపు చర్చా ఘోష్టిలో డా.కటికల శివభాగ్యరావు





విజయవాడ ఆగస్టు22 ప్రజా పాలన ప్రతినిధి: బహుజన రాజ్యాధికార ఉద్యమంలో భాగంగా క్యాడర్ క్యాంపులో చర్చాగోష్టి కార్యక్రమాన్ని నిర్వహించిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తాము మొదటి నుంచి చెపుతున్నట్టుగానే బీసీలు మా పెద్దన్న పాత్ర పోషించాలని బీసీ మహిళనే ముఖ్యమంత్రి స్థానంలో ఉండాలనే ఎజెండాకు రూపకల్పన చేసి దాని ఆధారంగానే బహుజన ఉద్యమాన్ని బలోపేతం చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం విజయవాడ మాస్టర్ కి టీవీ ఛానల్ ఆఫీస్ నందు వివిధ కులాల సంఘాల నాయకులతో క్యాడర్ క్యాంపు మీటింగులో చర్చాగోష్టి కార్యక్రమం ఏర్పాటు చేసి కేడర్ క్యాంపు నిర్వహించడానికి తయారుచేసిన సిలబస్ గురించి చర్చించారు. కార్యక్రమ ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ కన్వీనర్ నమ్మి అప్పారావు ప్రారంభ ఉపన్యాసం లో సభికులకు పార్స్ లో నియామకం చేసిన వారిని పేరు పేరునా పరిచయం చేశారు. పరిచయ కార్యక్రమం అనంతరం ముఖ్య అతిధి డాక్టర్ కటికల శివ భాగ్య రావు మాట్లాడుతూ ఈ పార్స్ ముఖ్య ఉద్దేశాలయిన బీసీ మహిళలకు ముఖ్యమంత్రి, మహిళలకు అన్నింటా 50 శాతం వాటా, రిజర్వేషన్ ల కు బదులు రిప్రజెంటేషన్ , ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గాలు వంటి ప్రధాన అంశాల గురించి వివరించారు. అంతేకాక పై విషయాల పై ఆసక్తి ఉన్న బీసీ ఎస్సీ ఎస్ టి మైనారిటీ ఓ బి సి కాపు తెలగ మొదలైన కులాలకు సంబంధించిన మరియు ఇతర అట్టడుగు వర్గాలకు సంబంధించిన ఆసక్తి గల వారు ఎవరైనా (మిగతా 2లో..)

## రాజమండ్రి వద్ద గోదావరికి పెరిగిన వరద ప్రవాహం

రాజమండ్రి,ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో గోదావరి నదిలో వరద ప్రవాహం స్వల్పంగా పెరిగింది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 10.55 అడుగులకు నీటి మట్టం పెరిగడంతో తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాలకు 8 వేల 300 క్యూసెక్కుల సాగు నీరు విడుదల చేశారు. మొత్తం175 గేట్లు స్వల్పంగా ఎత్తి 2 లక్షల 86 వేల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడుదల చేశారు.

## కాబూల్ ఎయిర్‌పోర్ట్ వద్ద తొక్కిసలాట.. ఏడుగురు మృతి



కాబూల్,ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్ ఎయిర్‌పోర్ట్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఏడుగురు చనిపోయారు. మృతులంతా ఆఫ్ఘన్ పౌరులే. దేశం విడిచి వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో కాబూల్ ఎయిర్‌పోర్ట్ వద్దకు చేరుకున్న ఆఫ్ఘన్ పౌరులను చెదరగొట్టేందుకు తాలిబన్లు కాల్పులు జరిపారు. దీంతో ప్రాణాలు కాపాడుకునేందుకు అంతా పరుగులు తీశారు. ఆ సమయంలో తొక్కిసలాట ఏర్పడింది. ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. 2001 నుంచి ఉన్న అమెరికా బలగాలు వెళ్లిపోవడంతో తాలిబన్లు ఆఫ్ఘనిస్థాన్‌ను సునాయాసంగా తమ చేతుల్లోకి తీసుకున్నారు. షరియా ప్రకారం పాలన ఉంటుందని ప్రకటించారు. స్వేచ్ఛ కల్పిస్తామని నమ్మబలుకుతూనే తమ నిజస్వరూపాన్ని చూపించడం మొదలుపెట్టారు. బాలికలను ఎత్తుకుపోవడమేకాక సెక్స్ బానిసలుగా మారుస్తున్నారు. ఉద్యోగాలు చేయడానికి వీల్లేదంటూ మహిళలపై తీవ్ర ఆంక్షలు విధిస్తున్నారు. దాడులకు కూడా పాల్పడుతున్నారు. తాలిబన్ల అరాచకాలు తట్టుకోలేక ప్రజలు పెద్ద సంఖ్యలో దేశం విడిచిపోయేందుకు కాబూల్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటున్నారు. దీంతో విమానాశ్రయం వద్ద రద్దీ తీవ్రమైంది. దేశం విడిచి వెళ్లకుండా అడ్డుకునేందుకు తాలిబన్లు పౌరులపై కాల్పులకు తెగబడుతున్నారు. మరోవైపు తాలిబన్ల చెర నుంచి ఆఫ్ఘన్‌కు విముక్తి కల్పించాలంటూ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ప్రదర్శనలు జరుగుతున్నాయి.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా !
జై భీమ్
భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.
అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
Page No. 2
ఆశయాలు
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
1. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
2. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
3. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
4. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
5. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు /రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
6. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
7 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి,
8. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వా ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
9. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
10. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
11. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
12. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
13. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి, వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
14. భూమిలేని ముస్లింలకు, కిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
15. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
16. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
17. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
18. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
19. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.
అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు
Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs | Sn. ప్రొ॥ డా॥ ఎన్. వెంకటేశ్వర్లు | యం. పద్మ శర్మ | కొలా జనార్ధన్
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ | డా॥ పెద్దపల్లి అప్పారావు | దూలపల్లి వాణి | నమ్మి అప్పారావు
ఆరెపల్లి రాజేందర్ | నిశాంత్ బహుజన | జి. గంగయ్య | అమిరిశెట్టి శ్రీధర్
డా॥ పి. పరమ శివన్ | ఆల్‌మెన్ రాజు | దాసరి జాన్ | అయినవిల్లి వివిఎస్ నారాయణ
Sn. ప్రొ॥ ఆర్. శ్యామ్ సుందర్ | గుంజి నరసింహా రావు | నాగుల శ్రీనివాస్ యాదవ్ | పుట్టపల్లి కబీర్ మేరీ హెల్డెన్
నేరేళ్ళ కోటేశ్వరరావు | ఉప్పు సత్యనారాయణ | డి. దేవాదాస్ | డా॥ పెద్దపల్లి అప్పారావు
డి. గోవర్ధన్
నేషనల్ కన్వీనర్: Sn డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS-vrs
Former Deputy Commissioner of Income Tax
జై భీమ్... జై ఫూలే... జై భారత్
RSVP : 9640134556

# బంగారు నందిగామే ధ్యేయం అంటున్న మొండితోక బ్రదర్స్

నందిగామ,ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: రైతులు ప్రతి పంటను తప్పని సరిగా రైతు భరోసా కేంద్రం లో వ్యవసాయ అధికారులు ద్వారా నమోదు చేసుకో వాలనిప్రతి సమావేశంలో నందిగామ శాసన స భ్యు లు డాక్టర్ మొండితోక. జగన్ మోహన్ రావు రై తుల ను చైతన్యం పర్చటం వలన గత సంత్సరంరై తు లకు పంట నష్టం దాదాపు 90 శాతం మందికి డైరెక్ట్ గా ఆ రైతులు బ్యాంక్ ఖాతాలలోజమ అవ్వటం తో చాలా మంది నన్న,చిన్నకారు రైతులుహర్షం వ్యక్తం చేశారు. ఇదినందిగామ శాసన సభ్యులురైతులను చై తన్యం పర్చటం వలన,ఈ క్రాపు నమోదు చేసుకో వ టం వల న నందిగామ నియోజకవర్గ0 రైతులకు ఎక్కు వ శా తం వంట నష్టంరావటం జరిగిందని,అందరుమొండి తోక. బ్రదర్స్ ను రైతులు కొనియాడినారు.ఇటీ వలనే. కరోనా వలన ప్రజలు ఇబ్బందులు పడకూడ దని నం దిగామ లోనే50 పడకల కోవిడ్ సెంటర్ను రా ష్ట్ర ఫా రెస్ట్ డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ అ రుణ్ కుమార్ సొంత నిధులు తో హెచ్చిం చి ఏర్పా టు చే సి, వందలాది మంది కరోనా భారీ నుంచి ప్రాణా లు కాపాడారు.నందిగామ పట్టణం పరిశుభ్రంగా ఉం డా లని లక్ష్యంతో నగర్ పాలక సభ్యులతో,చైర్మన్ వ రల క్ష్మి, కమిషనర్ జయరామ్ లతోపాటు,మొండితోక. బ్ర దర్స్ నందిగామ ను తీర్చటానికీ నిరంతర. పాటు పడుతున్న బ్రదర్స్ ను నందిగామ నియోజకవర్గ0 ప్రజలు అభినందిస్తున్నారు.వీరుల పాడుమండలంలోని కంచికచర్ల నుంచి పెద్దాపురంమీదగా ఖమ్మం జిల్లా మ ధిర మండలం ఎర్రుపాలెం వల్లే ఆర్.అండ్ బి తయా రు రోడ్డునిర్మాణం కు నందిగామ శానన నభ్యులు డా క్టర్ మొండితోక. జగన్ మోహన్ రావు రూ.15 కోట్ల రూపాయలు మంజూరు చేశారు,ఈనెల 23 వ తేదీన సా యంత్రం 4 గంటలకు రోడ్డునిర్మాణం కు రోడ్డు భ వనాల శాఖ మంత్రి చే శంఖుస్థాపనఏర్పటు చేయటం తో ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 10 సం త్సరాలు నుంచి ఈ రోడ్డు నిర్మాణం గావించక పోవ





టంతో వాహనదారులు నానా ఇబ్బందులుపడినారు. గత పది సంత్సరాలు క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అ ప్పట్లో ఈ రోడ్లు నిర్మాణం చేశారు. అప్పటి నుంచి నే టి వరకు,ఈ రోడ్డునిర్మాణం నేడు నందిగామ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక. జగన్ మోహన్ రావు అరుణ్ లు శ్రద్ధతీసుకొని రోడ్డు నిర్మాణంకు శం కుస్థా పనలు చేవట్టినారు. వైస్సార్ పార్టీ అధికారంలోకివ చ్చిన దగ్గర నుంచి మొుండితోక .బ్రదర్స్ రాజకీయం కంటే నందిగామ ప్రజలు అభివృద్ధి లక్ష్యంగా వనిచే యటం వల్లనే బంగారు నందిగామగా తీర్చుతున్నారు .

## సిపిఎస్ రద్దు చేయాలంటూ రాష్ట్ర విప్ జగ్గిరెడ్డి కి వినతి పత్రం



కొత్తపేట ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: కొత్తపేట రావులపాలెం మండలాలలో ఏపీ ఏపీ సిపిఎస్ యూనియన్ ఆదివారం స్థానిక శాసనసభ్యులు విప్ %జూబ౨% చైర్మన్ చిర్ల జగ్గిరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విప్ పదవి చేపట్టడంతో వారిని స్వర్గము నందు కలిసి శుభాకాంక్షలు తెలిపారు అలాగే రాఖీ పౌర్ణమి కావడంతో సిపిఎస్ రాష్ట్ర ఉద్యోగ సంఘం కన్వీనర్ మహిళ ఏ ఉమాకాంతం చిర్ల కు రక్షాబంధన్ కట్టి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని సిపిఎస్ జిఓ ను రద్దు చేస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చేలా కృషిచేయాలని కొత్తపేట రావులపాలెం సిపిఎస్ సంఘం వినతిపత్రం ఇచ్చి జగ్గి రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో బండారు సూర్యనారాయణ బి రామారావు పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వారితో మాకు ప్రమాదమే.. అమెరికాపై పుతిన్ విమర్శలు



మాస్కో: ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: అమెరికా, 'నాటో' మిత్రదేశాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్ర విమర్శలు చేశారు. ఆఫ్ఘనిస్థాన్ శరణార్థులను మధ్య ఆసియా దేశాలకు తరలిస్తుండడంపై పుతిన్ మాట్లాడుతూ.. వారి వల్ల రష్యాకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. ఆసియాలో ఆఫ్ఘన్ వలసదారులకు వీసా రహిత ఆశ్రయం సరికాదని అన్నారు. ఈ విషయాన్ని తాను రేపటి (సోమవారం) కలెక్టివ్ సెక్యూరిటీ ట్రీటీ ఆర్గనైజేషన్ (సీఎస్‌టీవో) సమ్మిట్‌లో ప్రస్తావిస్తానని తెలిపారు. నిన్న కజకిస్థాన్ అధ్యక్షుడు కసీం-జోమర్ట్ టోకయెవ్‌తో వర్చువల్ సమావేశంలో మాట్లాడిన పుతిన్ ఆఫ్ఘనిస్థాన్‌లోని ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. అమెరికా, యూరప్ దేశాలు ఆఫ్ఘన్ పౌరుల వీసాలను ప్రాసెస్ చేస్తుంటే, పాశ్చాత్య దేశాలు కొన్ని ఆఫ్ఘన్ శరణార్థులను పొరుగున ఉన్న మధ్య ఆసియా దేశాలకు తరలిస్తున్నాయని పుతిన్ మండిపడ్డారు. శరణార్థుల ముసుగులో ఆఫ్ఘనిస్థాన్ ఉగ్రవాదులను తాము కోరుకోవడం లేదని పుతిన్ పేర్కొన్నారు. అయితే, ఆఫ్ఘన్ శరణార్థుల అంశానికి రష్యా విదేశాంగ శాఖ తొలి ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. మధ్య ఆసియా దేశాలైన ఉజ్బెకిస్థాన్, తజికిస్థాన్, తుర్కెమెనిస్థాన్ వంటివి ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దును పంచుకుంటున్నాయి. ఆఫ్ఘనిస్థాన్‌లో ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అక్కడి నుంచి శరణార్థుల ప్రవాహం కొనసాగుతుందని ఆయా దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. శరణార్థుల ముసుగులో ఐసిస్ ఉగ్రవాదులు, మత తీవ్రవాదులు, ఛాందనవాదులు దేశంలోకి చొరబడతారని భయపడుతున్నాయి.













## బీసీ మహిళకే ముఖ్యమంత్రి ఎజెండాతో ఉద్యమ రూపకల్పన చేసిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

(మొదటి పేజీ తరువాయి)



పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితిలో చేరవచ్చని , దానికి సంబంధించిన సభ్యత్వ రసీదులు ఆ నియోజకవర్గ కన్వీనర్ ల దగ్గర లభ్యమవుతాయని తెలియజేశారు. తరువాత ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ కుల సంఘాల నాయకులు వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకొని ఈ సంఘానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్నేహ సంస్థల అధిపతి మాస్టర్ కి ఛానల్ చైర్మన్ శ్రీ కటికల శివ భాగ్య రావు ,మరియు స్నేహ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు స్నేహ టీవీ అంబేద్కర్ టీవీ డైరెక్టర్ అల్లాడి పున్నారావు ,ప్రముఖ బీసీ నాయకులు దాసరి కేశవరావు , పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నమ్మి అప్పారావు, రైల్వే ఓ బి సి ఎంప్లాయిస్ యూనియన్ నుంచి నారాయణ, ప్రముఖ బీసీ నాయకులు బాయన శేఖర్ బాబు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది వైఎస్ లక్ష్మీ శైలజ, బాపట్ల అంబేద్కర్ టివి డైరెక్టర్ గురజాల శ్రీనివాసరావు, ఉత్సాహవంతులైన మహిళా సభ్యులు టీ కమల మణి, సిహెచ్ స్వరూపరాణి, రాపాక ఎస్తేరు మౌనిక, పొన్నూరు లోక్‌ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ పి ప్రతాప్ కుమార్ రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్, ఒంగోలు స్నేహ సభ్యులు విజయ్ కుమార్,లోక్‌జనశక్తి నేత, అంబేద్కర్ టివి డైరెక్టర్ ఇనుగాల భీమారావు మరియు రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన పార్స్( పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి) మొదలగు సభ్యులు ఈ ఇష్టాగోష్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మిస్సవుతున్న ప్రముఖ ఆటగాళ్లు వీరే!

యూఏఈ:ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా రెండో దశ విజృంభణ కారణంగా అర్ధంతరంగా ఆగిపోయిన ఐపీఎల్ రెండో దశ మ్యాచ్‌లు వచ్చే నెల 19 నుంచి యూఏఈలో ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే జరిగిన మ్యాచుల్లో కొన్ని జట్లు అద్వితీయ ప్రదర్శన కనబరచగా మరికొన్ని ఒకటి రెండు విజయాలకే పరిమితమయ్యాయి. దీంతో రెండో దశ మ్యాచ్‌లు రంజుగా జరిగే వీలుంది. ఇప్పటికే కొన్ని జట్లు యూఏఈ చేరుకున్నాయి.

మరికొన్ని త్వరలోనే అక్కడ ల్యాండ్ కాబోతున్నాయి. రెండో దశ మ్యాచుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై తలమునకలుగా ఉన్నాయి. అయితే, కొన్ని ఫ్రాంచైజీలకు మాత్రం రెండో దశ మ్యాచ్‌లు తలనొప్పిగా మారాయి. వివిధ కారణాల వల్ల కొందరు ఆటగాళ్లు తమ ఫ్రాంచైజీలకు హ్యాండివ్వగా, మరికొందరు మాత్రం తమ జాతీయ జట్లకు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో అందుబాటులో ఉండడం లేదు. ఇంకొందరు గాయాల కారణంగా దూరం కావడంతో వారి స్థానాలను భర్తీ చేసుకోవడం ఫ్రాంచైజీలకు తలకుమించిన భారంగా మారింది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ రెండో దశకు దూరమవుతున్న ప్రముఖ ఆటగాళ్లెవరో ఓ లుక్కేద్దాం!

పాట్ కమిన్స్

కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ స్పీడ్‌స్టర్ వ్యక్తిగత కారణాలతో రెండో దశ మ్యాచుల్లో ఆడడం లేదు. కమిన్స్ లేకపోవడం ఆ జట్టుకు పెద్ద ఎదురు దెబ్బేనని భావిస్తున్నారు.

జోస్ బట్లర్

రాజస్థాన్ రాయల్స్ ఆటగాడైన జోస్ బట్లర్ యూఏఈలో కాలు మోపడం లేదు. బట్లర్ భార్య త్వరలోనే రెండో బిడ్డకు జన్మనిస్తుండడంతో బట్లర్ ఆమెతోపాటే ఉండనున్నాడు. ఈ కారణంగా ఐపీఎల్ నుంచి తప్పుకున్నాడు.

ఆడం జంపా

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు లెగ్ స్పిన్నర్ అయిన ఆడం జంపా కూడా ఐపీఎల్ పార్ట్-2లో పాలుపంచుకోవడం లేదు. ఆస్ట్రేలియా టీ20 ప్రపంచకప్ జట్టులో జంపా సభ్యుడు కావడంతో ఐపీఎల్ నుంచి తప్పుకున్నాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది.

కేన్ రిచర్డ్‌సన్

జంపా సహచర ఆటగాడు అయిన కేన్ రిచర్డ్‌సన్ కూడా ఐపీఎల్‌లో ఆర్సీబీకే ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. రిచర్డ్సన్ కూడా టీ20 ప్రపంచకప్ ప్లాన్స్‌లో ఉండడంతోనే ఇండియన్ టోర్నమెంట్ నుంచి

## నూతన దేవాలయం నిర్మాణం



పెనుగంచిప్రోలు, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: పెనుగంచిప్రోలు గ్రామంలో యాదవ్ బజార్ లో వేంచేసి యున్న లక్ష్మీ స్వరూపిణి ముత్యాలమ్మ అమ్మవారి పా తగుడిని తొలగించి ఆ స్థానంలో నూతనదేవాలయం పునర్నిర్మాణముకై శ్రీమాన్ రవీంద్రనాథ్ చార్య స్వా మీజీ, వారి శిష్యులు, అర్చకులు పరాంకుశం సీత య్య, వారి చేతుల మీదగా శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రో లు గ్రామంలోని యాదవులు పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున అందరూ కలిసి తమ వంతు సహాయ, స హ కారాలు, అందించారు.

## మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన మెగా అభిమానులు




జగ్గయ్యపేటఆగష్టు22ప్రజాపాలనప్రతినిధి:ప్రముఖ సినీ నటులు చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అఖి ల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వా మి నాయుడు మరియు రాష్ట్ర చిరంజీవి యువత ఆ ర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ మోసిన అహ్మద్ ఆదేశాల మేర కు స్థానిక బస్ డిపో ఆవరణంలో మెగా అభిమానుల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. మొదట ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన గోత్ర నా మాలతో స్థానిక బస్టాండ్ దగ్గర గల వినాయకుని ఆ లయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించటం జరిగిం ది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ చి రంజీవి యువత అధ్యక్షులు యర్రబర్ల రాజేష్, పట్టణ చిరంజీవి యువత అధ్యక్షులు మామిళ్లపల్లి రాంప్రసా ద్, పట్టణ చిరంజీవి యువత జాయింట్ సెక్రెటరీ ఎ ర్నాకుల రవి, టీం వరుణ్ తేజ్ అధ్యక్షులు షేక్ మస్తా న్, నాగుల్, జనసైనికులు త్రిశాంత్, తరుణ్, తదితరు లు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ 38 డివిజన్ లో మెగాస్టార్ చిరంజీవి గారి జన్మదిన సందర్భంగా దివ్యంగుల సాధన సమితి జాతీయ అధ్యక్షులు బందెలా కిరణ్ రాజ్ గారి ఆధ్వర్యంలో ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్,నాయకులు, జై మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గోగులమూడి రాము ,స్థానిక దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గోసాల సేవా ట్రస్ట్ సేవలు అందించడం అభినందనీయం: కాకి మాధవ రావు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి, ఆగష్టు 22: గోసాల సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జి.మురళి కృష్ణ సేవలు అభినందనీయమని మాజీ రిటైర్డ్ ఐఏయస్ ఆఫీసర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సి.యస్ కాకి మాధవ రావు అన్నారు.ఆదివారం అజిత్ సింగ్ నగర్ ఇందిరా నాయక్ నగర్ లో పే బ్యాక్ టు సొసైటీ,గోసాల సేవా ట్రస్ట్ ను ప్రారంభించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పినట్లు రిజర్వేషన్ల వలన లబ్ది పొందిన వారు తమ వారి అభివృద్ధికి సమయన్ని, ధనాన్ని,టాలెంటును ఇవ్వాలని కోరారు.అంబేద్కర్ ఇచ్చిన పే బ్యాక్ టు సోసైటి నినాదాన్ని అచరరించి చూపి అందరికీ గోసాల ట్రస్ట్ చైర్మన్ ఆధర్శంగా నిలచారని అన్నారు.అనంతరం గోసాల సేవా ట్రస్ట్ చైర్మన్ మురళీ కృష్ణ మాట్లాడుతూ కాకి మాధవ రావు లాంటి వ్యక్తి మా అందరికి ఆదర్శంగా నిలచారని యస్సి,యస్టీ,బీసిలకు,కాకి మాధవరావు అనే శక్తి అండగా ఉండి కోండంత ధైర్యంగా నిలచారని అన్నారు.గోశాల ట్రస్ట్ ఏటువంటి లాభాపేక్ష లేకుండా పేద ప్రజలకు,వృద్దులకు,సహయం చేస్తుందని అన్నారు.విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలచి సహయసహకారులు అందిస్తుందని అన్నారు.మూఢనమ్మకాలను పారదోలి ప్రజలలో చైతన్య తీసుకోస్తామని, ప్రజాహిత కార్యక్రమాలు కుల , మత , లింగ , వర్గ , వర్ణ వివక్షత లేకుండా నిర్వహిస్తామని తెలిపారు. 8పేద ప్రజలకు రిటైర్డ్ పోలీస్ అధికారులు , రెవిన్యూ , న్యాయ , విద్య , వైద్య ఆరోగ్య మరియు ఇతర డిపార్ట్మెంట్లు ఉద్యోగులు సీనియర్ సిటిజెన్ల సహాయ సహకారాలతో ఫ్యామిలీ కౌన్సిలింగ్,పేద ప్రజలకు సెంట్రల్ అండ్ స్టేట్ ప్రభుత్వాలు ప్రకటించిన పథకాల గురించి అవగాహన కల్పింస్తామని తెలిపారు.మా తల్లి తండ్రులైన కీర్తి శేషులు గోసాల కోటమ్మ,వేంకటేశ్వరరావు పేరట సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ ప్రధాన కార్యదర్శి సునిత,గోసాల సేవా ట్రస్ట్ కోశాధికారి రామ తులసి తదితరులు పాల్గొన్నారు.

# కారుమంచి గ్రామంలో సెప్టెంబర్ 1న మెగా రక్తదాన శిబిరం



ఒంగోలు, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: టంగుటూరు మండలంలోని కారుమంచి గ్రామంలో సెప్టెంబర్ 1వ తేదీన మా ఊరి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం జరుగుతుందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ మద్య విమోచన ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఆదివారం ఒంగోలు ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. రాష్ట్ర హోం శాఖా మాత్యులు మేకతోటి సుచరిత పాల్గొని మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ముఖ్యఅతిథి రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, వక్తలుగా లోక్ సభ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ మలికా గార్గ్ ఐపీఎస్ ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఐదు కోట్ల యూనిట్ల రక్తం ప్రతి సంవత్సరం అవసరం ఉండగా 2.5 కోట్ల యూనిట్లు మాత్రమే లభ్యమౌతున్నాయని తెలిపారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, స్వచ్ఛంద రక్తదాతల ద్వారానే సాధ్యమౌతుందన్నారు. భారత దేశంలో ప్రతి 1000 మందిలో ఐదుగురు మాత్రమే స్వచ్ఛంద రక్తదాతలు వున్నారని, అభివృద్ధి చెందిన దేశాలలో 30 మందికి పైగా రక్తదాతలున్నారని ఆయన అన్నారు. భారత దేశ జనాభాలో కేవలం ఒక్క శాతం మంది మాత్రమే స్వచ్ఛంద రక్తదాతలుగా వున్నారని,రక్తం కొరత తీర్చడానికి రక్త దాతలు పెరగాలన్నారు. కోవిద్ కారణంగా రక్తం కొరత మరింత పెరిగిందన్నారు. గ్రామీణ ప్రజలలో రక్తదానం పట్ల అపోహలను, భయాలను తొలగించడానికి కారుమంచి గ్రామంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో సుమారు 300 మందికి పైగా రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయబోతున్నారని తెలిపారు. ఇండియాలో ప్రతి సంవత్సరం 60 మిలియన్ ఆపరేషన్స్ జరుగుతున్నాయని వీటికి కావలసిన రక్తాన్ని సేకరించడానికి స్వచ్ఛంద రక్తదాన ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు. ప్రస్తుతం మనకు లభిస్తున్న రక్తంలో 84 శాతం స్వచ్ఛంద రక్తదాతల ద్వారా లభిస్తుందని, ఇది శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి దుర్గాప్రసాద్, మా ఊరు అభివృద్ధి కమిటీ గ్రామ కోఆర్డినేటర్లు చిట్టేల రామిరెడ్డి, యనమల కొండల రావు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్యా వ్యవస్థను కాపాడండి: యుటిఎఫ్



గోనెగండ్ల ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: నూతన విద్యా విధానం పేరుతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తున్న నూతన విద్యా విధానంను రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి:పద్మ,జిల్లా కన్వీనర్:యస్.నరసింహులు డిమాండ్ చేశారు. శనివారం యుటిఎఫ్ నాయకులు బాబు,జిక్రియా,చంద్రపాల్ గార్లు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను కుదించడం దారుణమన్నారు..3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల నుండి విభజించి తరగతి గదులు,ట్యాయిలెట్లు,ఉపాధ్యాయులు కొరత ఉన్న హైస్కూళ్లకు తరలించి చదువుకోమనడం సరికాదన్నారు..ప్రాథమిక పాఠశాలలో పనుచేస్తున్న పీ ఎస్ హెచ్ ఎమ్ లకు,ఎస్జీటిలను అయోమయానికి గురిచేస్తూన్నారు. వారికీ పూర్తి స్థాయిలో సమాచారం అందించిన తర్వాతనే ప్రాథమిక పాఠశాలల విలీనం చేపట్టాలని డిమాండ్ చేశారు..కొన్ని మండలాల్లో అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ప్రాథమిక పాఠశాలలను హైస్కూల్లలో విలీనం చేస్తున్నారు..గోనెగండ్లలో 250 మీటర్ల పరిధిలో ఉన్న పాఠశాలలను హైస్కూల్లలో విలీనం చేయాలనే నిబంధనను పాటించకుండా లక్ష్మీ పేట స్కూలును,బస్టాండ్ స్కూలును విలీనం చేశారు.ఈ విధంగా చాలా మండలాలలో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను విలీనం చేశారు ఈ విషయాన్ని పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి:కె.ఎస్.ఎస్. ప్రసాద్,రాష్ట్ర సహా అధ్యక్షులు:సురేష్ కుమార్ గారికీ వినతిపత్రం సమర్పించారు...ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిక్రియా,చంద్రపాల్,రామన్,అక్బర్ మొదలగువారు పాల్గొన్నారు....

## భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసిన కాపు నాయకులు



కావలి ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా బోగోలు మండలం లోని ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో భోజనం ప్యాకెట్లు, పండ్లు,స్నాక్స్ ను కావలి కాపు నాయకులు పంపిణీ చేశారు. ఆదివారం మంగమూరు ఆదరణ కేంద్రంలో కాపు నాయకులు కిషోర్ రాయల్ , వై ఎల్.నరసింహ నాయుడు ,అలహరి సుధాకర్ నాయుడు,బాలు తేజ,జొన్న సుకుమార్ నాయుడు,పులి శెట్టి శ్రీనివాసులు నాయుడు,ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ హీరో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా హంగు ఆర్భాటం లేకుండా పేదలకు సేవ చేయడమే భాగంగా భోజనం ప్యాకెట్లు పండ్లు స్నాక్స్ పంపిణీ చేయడం జరిగిందని మెగాస్టార్ చిరంజీవి జన్మదినం కార్యక్రమాన్ని చేపట్టడం మాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

## పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జోగి రమేష్



బంటుమిల్లి ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: పెడన శాసనసభ్యులు జోగి రమేష్ ఆదివారం పలు కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు బంటుమిల్లి కి చెందిన ఎండ్లూరి మెహర్ బాబా కుమార్తె వివాహానికి విజయవాడ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పాల్గొన్నారు గూడూరు కు చెందిన వీరంకి గోపి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు బంటుమిల్లి మండలం వైసీపీ కన్వీనర్ మరి శెట్టి రాజు బాబు సోదరుడు నాగబాబు నూతనంగా నిర్మించిన కాంప్లెక్స్ సముదాయాన్ని జోగి రమేష్ దంపతులు ఆదివారం ప్రారంభించారు పెనుమల్లి మాజీ సర్పంచ్ గరికిపాటి రాఘవరావు మొదటి సంవత్సరం లో పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు అనంతరం పెడన వైయస్సార్ సిపి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి సందర్భంగా నియోజకవర్గ ఆడపడుచులు గూడూరు ఎస్ ఐ శిరీష ఎమ్మెల్యే జోగి రమేష్ కి రాఖీ కట్టి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే నుండి ఆశీర్వచనాలు తీసుకున్నారు

## ముగ్గురు మహిళా సర్పంచ్ లకు ద్విచక్ర వాహనాల బహూకరణ

**- స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే వసంత**

**- ఎమ్మెల్యేకు రాఖీలు కట్టిన మహిళా సర్పంచ్ లు**



ఇబ్రహీంపట్నం,ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: మైలవరం నియోజకవర్గంలోని ముగ్గురు మహిళా సర్పంచ్ లకు శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాద్ ద్విచక్ర వాహనాలను బహూకరించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మేజర్ పంచాయతీలు అయిన జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం ఎస్సీ మహిళలకు రిజర్వ్ కాగా వైసీపీ బలపర్చిన అభ్యర్థులు సర్పంచ్ లుగా విజయం సాధించారు. ఇబ్రహీంపట్నం వేదికగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో మహిళా సర్పంచ్ లు అరుణ, మంజు భార్గవి, మల్లాది రాణి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒక అన్నగా మహిళా సర్పంచ్ లు నిరంతరం ప్రజలకు సేవలందించడం కోసం సొంత నిధులతో ద్విచక్ర వాహనాలు స్వయంగా కొనుగోలు చేసి అందజేశారు. మహిళా సర్పంచ్ లు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే వసంతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు - కొండపల్లిలో అన్నదానం



ఇబ్రహీంపట్నం,ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: కొండపల్లి పట్టణంలో తెలుగు చలన చిత్ర అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు స్థానిక చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిరంజీవి అభిమాని అక్కల రామమోహనరావు (గాంధీ) విచ్చేసి కేక్ కట్ చేశారు. ఆదివారం పుట్టిన రోజు జరుపుకుంటున్న మరో అభిమాని రమేష్ కు కేక్ తినిపించారు. అనంతరం చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిరంజీవి యువత మైలవరం నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, పార్టీలకతీతంగా మెగాస్టార్ చిరంజీవికి అభిమానులు ఉన్నారని చెప్పారు. కోట్ల హృదయాల్లో చోటు సంపాదించిశ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు యర్రంశెట్టి నాని, అడపా శివ, అశోక్ బాబి, పమ్మి మురళి, కృష్ణారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు భోజనం పంపిణీ

కావలి ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: కావలి మండల తాళ్లపాలెం గ్రామం రూరల్ హెల్త్ సెంటర్ ఆశానికేతన్ విద్యార్థులకు మీకోసం స్వచ్ఛంద. సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాయపాటి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం చికెన్ బిర్యాని ,పండ్లు ,బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉమాచంద్ , మాధురి , వంశీ ,ముస్లీం నాయకులు మొఘల్ సిరాజ్ ,రిటైడ్ కోపరేటివ్ సబ్ రిజిస్టర్ వెంకయ్య ,39వ వార్డు వైకాపా ఇంచార్జి వి.ఎం.ఎన్.ఆర్ ,సంస్థ సభ్యులు మాలకొండారెడ్డి ,అజాం ,నవీన్ ,శ్రీనివాసులు ,రాజశేఖర్ రెడ్డి ,నాయబ్ ,సంతోష్ ,సందీప్ ,బాబ్జి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి రాఖీ పండుగ శుభాకాంక్షలు



ఏలూరు, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి ఏలూరు క్యాంప్ కార్యాలయంలో, వివిధ గ్రామాల నుండి వచ్చిన అక్కచెల్లెమ్మలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి, వారితో ప్రేమగా రాఖీలు కట్టించుకున్న అనంతరం ఎమ్మెల్యే శ్రీ అబ్బయ్య చౌదరి దెందులూరు నియోజకవర్గంలో నాలుగు మండలాల అక్కా చెల్లెమ్మలు అధిక సంఖ్యలో క్యాంప్ ఆఫీస్ కి వచ్చి రాఖీ కడుతూ అబ్బాయి చౌదరి గారిని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు....

## కరోనా వారియర్స్ సేవా పురస్కారం




కావలి, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: ఆపద్బాంధవా సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన్ రావు కు ఆదివారం కరోనా వారియర్స్ సేవా పురస్కారం అందజేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి మండలం లోని పాలెం గ్రామంలో క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డేటి అప్పారావు ఆధ్వర్యంలో కరోనా సమయంలో సేవలు అందించినందుకు కరోనా వారియర్స్ సేవా అవార్డ్-2021 ప్రధానం చేయటం జరిగిందన్నారు.ఈ అవార్డు రావటం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. అవార్డు రావటంవల్ల బాధ్యత పెరిగిందని తెలియజేసారు. టీమ్ సభ్యుల సహకారం వలనే వచ్చిందన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


# ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు





గోనెగండ్ల ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: సుప్రీమ్ హీరో మెగాస్టార్ 66 వ జన్మదిన వేడుకలను మెగా అభిమానులు మండల కేంద్రమైన గోనెగండ్లలో ఘనంగా నిర్వహించారు, ఈ సంధర్భంగా మెగాఫ్యాన్స్ సేవా సమితి మండల అధ్యక్షులు మాలిక్ కార్యదర్శి రాముడు, మాట్లాడుతూ నిరంతర అవిశ్రాంతకుడు కష్టజీవి వెండితెర రారాజు మకుటం లేని మహారాజు మెగాస్టార్ చిరంజీవి 66 వ వసంతం లోకి అడుగు పెట్టిన సంధర్భంగా మెగా అభిమానులు చిరంజీవి అడుగు జాడల్లో సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు, రక్తదానం, నేత్రదానం, ఆక్సిజన్ బ్యాంక్ ఏర్పాటు లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అభిమానుల గుండెల్లో ఖైదీగా నిలిచిన చిరంజీవి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజా సేవా కోసం విస్తృతంగా సేవా కార్యక్రమాలు చెప్పట్టలని కోరారు, అనంతరం గోనెగండ్ల బస్టాండ్ సమీపంలో అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు, వెంకటేష్, వేణు,శీను, మునిస్వామి, వీరేశ్, ఖాసీం సాహెబ్, షఫీ, మాబాష, పాల్గొన్నారు,

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 23, ఆగష్టు 2021

# ప్యార్ కియా తో డర్నా క్యా?

ప్రేమించడం నేరం కాదు... ఘోరం కాదు... పాపం అసలే కాదు. స్వచ్ఛమైన ప్రేమ దేనికైనా భయపడాల్సిన పనేముంది? 'ప్యార్ కియా తో డర్నా క్యా' అంటూ అలనాటి మొఘల్ యువరాజు సలీమ్‌ను ప్రేమించిన అనార్కలీ నోట పాలకులకు కవి వేసిన ప్రశ్న అదే! కానీ మతాలు వేరైతే ప్రేమకైనా, పెళ్ళికైనా భయపడాల్సిందే అన్నది ఈనాటి ఆధునిక భారత పాలకుల అభిప్రాయంలా తోస్తోంది. విభిన్న మతాల వాళ్ళు ప్రేమించి పెళ్ళి చేసుకొంటే భయపడాల్సి వచ్చేలా యాంటీ 'లవ్ జిహాద్' చట్టాలూ వచ్చాయి. అలాంటి ఒక ఓటుబ్యాంకు చట్టంపై గుజరాత్ హైకోర్టు గురువారం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు లౌకికవాదులకు ఒకింత సంతోషం కలిగిస్తున్నాయి. గుజరాత్ సర్కారు 2003 నాటి మతస్వాతంత్ర్య చట్టాన్ని ఆ మధ్య సవరిస్తూ, కొత్తగా అనేక అంశాలు చేర్చింది. అందులోని ఆరు నిరంకుశ సెక్షన్లను అడ్డగోలుగా అమలు చేయరాదని కోర్టు ఇప్పుడు పేర్కొంది. పదేళ్ళ జైలు, 5 లక్షల జరిమానాలే కాక, అసలు పెళ్ళే చెల్లదనేలా పాలకులు చట్టసవరణలు చేశారు. అది పౌరుల ప్రాథమిక హక్కయిన మత స్వాతంత్ర్యానికి భంగమంటూ కేసు దాఖలైంది. మోసం చేసో, బలవంతపెట్టో, ప్రలోభపరిచో మతాంతర వివాహం చేస్తే తప్పు. అందుకు సాక్ష్యాలు లేకుండా ప్రతి పెళ్ళినీ 'చట్టవిరుద్ధమైన మతమార్పిడి పెళ్ళి'గా అభివర్ణించడానికి వీలు లేదని కోర్టు తేల్చింది. వెరసి, ఈ ఏడాది ఏప్రిల్ 1న అసెంబ్లీలో ఆమోదించి, ఈ జూన్ 15న గుజరాత్ సర్కారు చేసిన నిరంకుశ సవరణలకు అడ్డుకట్ట పడింది. ఉత్తరప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల్లో అమలులో, ఆలోచనల్లో ఉన్న ఇదే తరహా యాంటీ 'లవ్ జిహాద్' చట్టాలపై మళ్ళీ చర్చ మొదలైంది. కర్ణాటకలోని ప్రమోద్ ముతాలిక్ సారథ్యంలోని 'శ్రీరామ్‌సేన' కొన్నేళ్ళ క్రితం సృష్టించిన పదం 'లవ్ జిహాద్'. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి కాకముందు యోగి ఆదిత్యనాథ్ సారథ్యం వహించిన 'హిందూ యువవాహిని' కూడా మతాంతర వివాహాలను భగ్నం చేస్తూ వచ్చింది. సీఎం అయ్యాక నిరుడు ఆదిత్యనాథ్ యూపీలో యాంటీ 'లవ్ జిహాద్' చట్టమే తెచ్చారు. వయసొచ్చిన ఇద్దరు వ్యక్తులు ఇష్టపడితే, మతాలు వేరైనా సరే పెళ్ళి చేసుకోవడం నేరం కాదని మన సుప్రీమ్ కోర్టు, హైకోర్టులు పదే పదే స్పష్టం చేశాయి. మతాంతర వివాహాల ద్వారా మతమార్పిడి కుట్ర జరుగుతోందన్న వాదననూ కొట్టేశాయి. ఆ మధ్య హదియా, షఫీ జహాన్ కేసులో మతాంతర వివాహం చెల్లదంటూ కేరళ హైకోర్టు తీర్పునిస్తే, దేశ అత్యున్నత న్యాయస్థానం ఆ తీర్పే చెల్లదని చెప్పడం గమనార్హం. కానీ, ఓటుబ్యాంకు రాజకీయాలతో కొందరు పాలకులు ఇలాంటి అంశాలను పెడచెవిన పెడుతున్నారు. మతమార్పిడి కోసమే బలవంతాన పెళ్ళి చేసుకున్నారని ఎవరైనా ఆరోపణలకు గురైతే, ఆ నిందితులే నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని గుజరాత్ సర్కారీ చట్టం చెబుతోంది. ఇది విస్మయం కలిగిస్తోంది. అసలైతే ఆరోపణలు చేసినవారే వాటిని రుజువు చేయాలనేది 150 ఏళ్ళుగా అమలులో ఉన్న '1872 నాటి భారతీయ సాక్ష్యాధార చట్టం'. దానికి విరుద్ధంగా గుజరాతీ యాంటీ 'లవ్ జిహాద్' చట్టంలో సెక్షన్ 6ఏ లాంటివి చోటుచేసుకోవడం విడ్డూరం. ఆ మాటకొస్తే, 'లవ్ జిహాద్' మాటనే కేంద్రం గుర్తించడం లేదనీ, ఏ చట్టంలోనూ నిర్వచించనే లేదనీ హోమ్ శాఖ నిరుడు వివరణ ఇచ్చినట్టు భోగట్టా. కానీ, మెజారిటీ మతానికి చెందిన ఆడపిల్లలకు వల వేసి, పెళ్ళి పేరుతో పెద్దయెత్తున మరో మతంలోకి మార్చేస్తున్నారనీ, ఇది 'ప్రేమ పేరిట సాగుతున్న మతయుద్ధం' (లవ్ జిహాద్) అనీ వస్తున్న ఆరోపణలు ఆగట్లేదు. ఇప్పటికీ మన దేశంలో అయిదింట నాలుగు పెద్దలు కుదిర్చిన పెళ్ళిళ్ళే. అయినాసరే, వాట్సప్‌లో లక్షల మందికి ఈ విద్వేష ప్రచారం యథేచ్ఛగా సాగుతూనే ఉంది. దాదాపు 1300 ఏళ్ళ పైగా మతసామరస్యం వెల్లివిరుస్తున్న దేశంలో ఈ 'వాట్సప్ యూనివర్సిటీలు' అసలు చరిత్ర పేరిట కొత్త కథలు వండి వారుస్తున్నాయి. మధ్యయుగాల నాటి మైనారిటీ పాలకులకు, నేటి తరం మైనారిటీలు నకళ్ళు అంటూ లేనిబూచిని చూపెడుతున్నాయి.

2022లో రానున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, ఆపై 2024లో జరిగే సాధారణ ఎన్నికల వరకూ ఈ విద్వేష ప్రచారం ఇలాగే సాగడం ఖాయమని అంచనా. దేశంలోని అల్పసంఖ్యాక వర్గాలలో అతి పెద్ద వర్గమైన ముస్లిమ్‌లను ఇరుకున పెట్టడానికే ఇదంతా అని మైనారిటీల వాదన. పౌరసత్వ చట్టాలు, 'లవ్ జిహాద్' లాంటి అసత్యాలు, గో సంరక్షణ పేరిట దాడులు అందుకు ఉదాహరణలని వారి ఆరోపణ. వారి అనుమానాలు పూర్తిగా అర్థరహితమని అనలేం. ఒకటి మాత్రం నిజం. దేశంలో రాజకీయ వేడి పెరుగుతున్న వేళ మతం పేరిట మనుషుల్లో విద్వేషం రగిల్చి, మనసు విరిచి, మెజారిటీలను సంఘటిత ఓటు బ్యాంకుగా మార్చుకోవడానికి ఇలాంటి 'లవ్ జిహాద్' ఆరోపణలు బాగా పనికొస్తాయి. అది దృష్టిలో పెట్టుకొనే, మెజారిటీ వర్గాల ఏకైక పరిరక్షకులమనే ముద్ర కోసం కొన్ని రాష్ట్రాలు ఇలా మత మార్పిడి నిరోధక చట్టాలు చేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇష్టమైనవారిని జీవిత భాగస్వామిగా ఎంచుకొనే మానవ స్వేచ్ఛకు ఇవన్నీ తీవ్ర అవరోధం. పెళ్ళంటే 'మూడే ముళ్ళు... ఏడే అడుగులు... మొత్తం కలిసి నూరేళ్ళు' అంటారు మనసు కవి. మనసులు కలసిన ఇద్దరు మనుషులు నూరేళ్ళ జీవితం కలసి నడవాలనుకున్నప్పుడు కులం, మతం లాంటి అడ్డుగోడలు పెట్టాలనుకోవడం అసలు సిసలు మధ్యయుగపు మనస్తత్వం. ఆధునిక ప్రభుత్వాల అడ్డగోలు చట్టాల వల్ల లౌకికవాద సమాజంలో శాశ్వతంగా చీలికలొస్తే ఆ పాపం ఎవరిది? సహనం, సమానత్వం, సామరస్యమే ప్రాణధాతువులైన మన జాతి మనోఫలకంపై ఇవన్నీ మాయని మరకలుగా మిగిలిపోతే, దానికి ప్రాయశ్చితం ఏమిటి? పాలకులారా... కళ్ళు తెరవండి!

# మోడీ నిరంకుశ విధానాలపై ఉమ్మడి పోరాటం



చిన్న చిన్న విషయాలు ఎలా వున్నా కాంగ్రెస్, వామపక్షాలు, ప్రాంతీయ పార్టీల ముఖ్యమంత్రులు, సీనియర్ నాయకులు ఇంతమంది ఒక వేదికపై నుంచి దేశ ప్రజలను పీడించే 10 అంశాలపై ఉమ్మడి కార్యాచరణకు పిలుపునివ్వడం ఆహ్వానించదగిన పరిణామం. ఉత్తర ప్రదేశ్‌తో సహా అయిదు రాష్ట్రాల ఎన్నికలు కూడా బిజెపి కి పెద్ద సవాలుగా వున్నాయి. ప్రధాని మోడీ ప్రజాదరణ రేఖ ఆరు నెలల్లోనే 66 నుంచి 24 పాయింట్లకు పడిపోయిందంటే అసంతృప్తి ఎంత తీవ్రంగా వున్నదీ విదితం. ఈ ప్రజా స్పందనకు ఒక రూపం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతిపక్షాల పైనే వుంటుంది. దేశవ్యాపితంగా బిజెపి ప్రభుత్వ ఏకపక్ష పోకడలు, మతతత్వ వ్యూహాలు, కోవిడ్ తాకిడి వాక్సిన్‌ల కొరత, ఆర్థిక దిగజారుడు, ఉపాధి కొరత వంటి పది సమస్యల పరిష్కారంకై పది కోర్కెలతో వచ్చే నెలలో ఈ పార్టీలు దేశవ్యాపితంగా జరిపే ఆందోళన ప్రభావం చాలా వుండబోతుంది. పెగాసస్ నిఘా, రైతు వ్యతిరేక శాసనాలు, కరోనా సంక్షోభం వంటి అంశాలపై ప్రజాస్వామికంగా చర్చ చేయలేక పార్లమెంటును ముందే వాయిదా వేసుకుని పలాయనం చిత్తగించిన నరేంద్రమోడీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మరో అస్త్రం సంధించాయి. దేశంలోని 19 పార్టీలు–వాటిలో కీలకమైన జాతీయ పార్టీలతో పాటు రాష్ట్రాలలో పాలన చేస్తున్న ప్రాంతీయ పార్టీలతో సహా ఆగష్టు 20న సమావేశమై మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాల మీద ఐక్య నిరసనకు శంఖం పూరించాయి. సెప్టెంబరు 20–30 తేదీల మధ్య దేశ వ్యాపితంగా ఈ నిరసనోద్యమం రాష్ట్రాలలో పరిస్థితిని బట్టి ఆయా శాఖలు నిర్ణయించుకుంటాయి. పార్లమెంటు ఉభయ సభలలో పారదర్శక చర్చకు పాతర వేయడమేగాక ప్రతిపక్షాలపై ఎదురు దాడికి దిగిన బిజెపి కి, కేంద్రానికి ఇది రాజకీయంగా ఎదురుదెబ్బే. మోడీ రెండవ సారి అధికారం లోకి వచ్చారు గనక బిజెపి కి మూడు వందల పైన స్థానాలు వచ్చాయి గనక ఇక ఎదురు వుండదని కలలు గన్న కాషాయ కూటమికి కనువిప్పు. కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియాగాంధీ ఆధ్వర్యంలో జరిగినప్పటికీ ప్రాంతీయ పార్టీలు, వామపక్షాల కీలక నేతలు పాల్గొనడం, 19 పార్టీలు నిర్దిష్టమైన ప్రజా సమస్యలపై ఆందోళనకు సంయుక్త ప్రకటన చేయడం ఈ సమావేశం ప్రాధాన్యత తెల్పుతుంది. ప్రతిపక్ష కూటమికి నాయకత్వం ఎవరిది వంటి అడ్డు సవాళ్లతో ప్రజలను తికమక పర్చడానికి జరిగిన వ్యూహాత్మక ప్రచార దాడి ఇకముందూ కొనసాగుతుంది. వాస్తవానికి ఆశీర్వాద యాత్రల పేరుతో ఇప్పటికే బిజెపి జాతీయ నేతలు కేంద్ర మంత్రులు దేశమంతా తిరిగేస్తున్నారు కూడా. అయితే వారు ఎంతగా ఎదురు దాడి చేసినా ప్రభుత్వ ఇరకాటం దాచేస్తే దాగని సత్యంలా ప్రజలకు అర్థమవుతూ వుంది. ప్రతిపక్షాలలో జాతీయంగానూ ఆయా రాష్ట్రాలలోనూ ఎన్ని తేడాలు వున్నా మోడీ సర్కారు నిరంకుశ పోకడలు పార్లమెంటులో ప్రస్ఫుటమైన తర్వాత ఉమ్మడిగా పోరాడటం అవసరమనే మెళకువ పెరుగుతున్నది. చాలా ప్రాథమిక దశలో వున్నా ఇది మాత్రం కాదనలేని నిజం.

**మరో మూడు సమావేశాలు**

వాస్తవానికి సోనియా చొరవతో జరిగిన ఈ సమావేశానికి ముందు మూడు ఇష్టాగోష్టుల వంటివి జరిగాయి. వాటిలో పాల్గొన్న పార్టీలలో కొన్ని అటూ ఇటుగా వున్నా ఈ ప్రక్రియ మాత్రం ముందుకు పోతూనే వుంది. వామపక్షాలు ఈ నాలుగు సందర్భాలలోనూ పాలుపంచుకోవడం బిజెపి మతతత్వం, నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రాజకీయ కార్యాచరణ పెంచడంపట్ల వాటి నిబద్ధత వెల్లడైంది. మొదటగా ఎన్‌సిపి అధినేత సీనియర్ నాయకుడు శరద్‌పవార్ నివాసంలో ఒక చర్చ జరిగింది. ఎస్.పి, బి.ఎస్.పి, తెలుగు రాష్ట్రాల పార్టీలు తప్ప తక్కినవన్నీ హాజరైనాయి. ఈ సమావేశం ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ తెర వెనక చొరవతో జరిగిందని చెప్పినా రాజకీయంగా పరిమిత సంకేతాలు ఇచ్చింది. పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇచ్చిన అల్పాహార విందులో ప్రతిపక్షాలు చర్చలు జరిపి సభలో ప్రభుత్వ మొండి వైఖరిని ఎలా ధకొనాలో నిర్ణయించాయి. పార్లమెంటుకు సైకిళ్లపై వెళ్లి పెట్రోలు ధరల పెంపు పట్ల నిరసన ప్రకటించాయి. లోక్‌సభలో ఎలాగూ ప్రభుత్వం చర్చకు కాస్తయినా సిద్ధపడకపోవడం వల్ల నిరసనలతో ప్రకంపించింది. బి.సి లను నిర్ణయించే అధికారం రాష్ట్రాలకే పునరుద్ధరిస్తూ తెచ్చిన బిల్లును బలపర్చాలని తీసుకున్న నిర్ణయం మేరకు దాన్ని ఎలాంటి వ్యతిరేకత లేకుండా ఆమోదించడం ద్వారా ప్రతిపక్షాలు తమ పరిపక్వతను ప్రదర్శించాయి. కాని ప్రభుత్వం మాత్రం తను ఉద్దేశించిన బిల్లులను బుల్‌డోజర్‌లా చర్చలేకుండా ముద్ర వేయించుకోవడానికే పాకులాడింది.

సాధారణంగా లోక్‌సభలో కాకున్నా రాజ్యసభలోనైనా కొంత చర్చకు అవకాశమివ్వడం పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతి. పైగా అక్కడ ప్రతిపక్షాలకే మెజార్టీ వుంది. అయినా సరే ప్రభుత్వం గాని చైర్మన్‌గా వున్న వెంకయ్య నాయుడు గాని కాస్త కూడా పట్టువిడుపులు ప్రదర్శించలేదు. నిబంధనల ప్రకారం చర్చను అనుమతించనేలేదు. సాధారణ బీమా బిల్లుపై కనీస ఏకాభిప్రాయం కూడా లేకున్నా రభస లోనే మమ అని ప్రకటించేసుకున్నారు. ఈ క్రమంలో సహజంగా నిరసన పెల్లుబికితే అదేదో మహాపరాధమైనట్టు బిజెపి ఎన్నడూ సభల్లో ప్రతిష్టంభన సృష్టించనట్టు వెంకయ్య నాయుడు అదేపనిగా సూక్తులు, సుద్దులు వల్లించారు. కంటతడి పెట్టి కరుణ రసం కురిపించినట్టు కనిపించినా కఠోర చర్యలకు ఆదేశాలిచ్చారు. సభలో 12 మంది ప్రతిపక్ష సభ్యులు అవాంతరాలు సృష్టించారని ప్రభుత్వం చెబుతుంటే వెంకయ్యగారి సభాపీఠం ఏకంగా నలభైమందిపై ఆరోపణలు చేసింది. వీరిపై ఏదో చర్య తీసుకోవడానికి హడావుడి పడుతున్నది. ఇలాంటివాటి వల్ల సభ్యులు జంకేది వుండదు గాని ప్రభుత్వం స్వభావమే బహిర్గతమవుతుంది. పెగాసస్‌పై చెప్పేదేమీలేదని బుకాయించిన ఈ ప్రభుత్వమే సుప్రీం కోర్టులో భిన్నమైన అఫిడవిట్ దాఖలు చేసింది. పెగాసస్ వినియోగించలేదని అఫిడవిట్ వేయడానికి, కనీసం మౌఖికంగా చెప్పడానికి కూడా సిద్ధం కాలేదు. సైన్యానికి పెగాసస్‌తో సంబంధం లేదని సైనిక వర్గాలు ప్రకటిస్తే ఇది దేశ రక్షణకు సంబంధించిన సమస్య అని ప్రభుత్వం బుకాయించింది. ఇవి రెండూ ఎంత పరస్పర విరుద్ధమైన వాదనలో వేరే చెప్పాలా?

**కపిల్ సిబాల్ చొరవ**

ఈ పరిస్థితులలోనే కాంగ్రెస్ ఎం.పి సీనియర్ నాయకుడు కపిల్ సిబాల్ పుట్టిన రోజు పేరుతో అన్ని ప్రతిపక్షాలను విందు సమావేశానికి పిలిచారు. పై రెండు సమావేశాలకు హాజరవని సమాజ్‌వాది పార్టీ వంటివి ఈ విందుకు వచ్చాయి. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని ఇక్కడా అభిప్రాయం వ్యక్తమైంది. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌తో పొత్తుకు అవకాశం లేదని అంతకు ముందే చెప్పిన మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌కు ఈ ఎన్నికల్లో మద్దతునివ్వాలని సమావేశంలో కొన్ని వ్యాఖ్యలు వచ్చినట్టు చెప్పారు. ఈ సమావేశం ప్రతిపక్షాల మధ్య ఐక్యతా వాతావరణాన్ని మరింత ముందుకు తీసుకుపోయినట్టు పరిశీలకులు భావించారు. అయితే కాంగ్రెస్‌కు కాయకల్ప చికిత్సతో బలోపేతం చేయాలని వెంటనే సంస్థాగత ఎన్నికలు జరపాలని అంతర్గత పోరాటం చేస్తున్న జి23 బృందంలో కపిల్ సిబాల్ ఒకరు గనక ఈ సమావేశం ఆ పార్టీలో గాంధీల ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిగిందనే వ్యాఖ్యలు కూడా వెలువడ్డాయి. రాహుల్‌గాంధీ సమావేశం కన్నా దీనికే ఎక్కువ స్పందన వచ్చిందనట్టు కొన్ని పత్రికలు రాశాయి. ఆ తర్వాత కాంగ్రెస్ మాజీ ఎం.పి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుమిత్రాదేవ్ పార్టీకి రాజీనామా చేసి టిఎంసి లో చేరారు. పాతవాళ్లు చేస్తామంటే వద్దంటున్నారు, యువత వెళ్లిపోతున్నారు అని కపిల్ సిబాల్ దానిపై వ్యాఖ్యానించారు. ఇలాంటి తరుణంలో సోనియాగాంధీ సమావేశం మరింత ప్రచారం పొందింది. పైగా జ్యోతిరాదిత్య సింధియా, జితిన్ ప్రసాద, ఇప్పుడు సుమిత్రాదేవి వంటి వారంతా నిష్క్రమించడంతో రాహుల్ బృందానికి గండిపడింది. కాంగ్రెస్‌కు ఆయనే నాయకుడవుతాడని ఒక వర్గం, కొత్త నాయకత్వం కావాలని మరో వర్గం బాహాటంగానే ప్రచారం చేసుకుంటున్నాయి. ఆ సమస్యను వారు అంతర్గతంగా పరిష్కరించుకోవలసిందే.

**ఐక్యత అవసరాన్ని చెప్పిన నేతలు**

సోనియాగాంధీ ఈ సమావేశంలో పార్లమెంటు పరిణామాలను ప్రస్తావించి, ప్రతిపక్షాలు ఆ తరహా సమన్వయం బయిట కూడా ప్రదర్శించాల్సిన అవసరం వుందని చెప్పారు. ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై పోరాడుతూనే 2024 ఎన్నికలు ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని ఒక బాధ్యతాయుత ప్రజాస్వామిక ప్రభుత్వం తెచ్చుకోవడంపై ప్రణాళికా బద్ధంగా కృషి కేంద్రీకరించాలన్నారు. ప్రతిపక్షాల మధ్య ఐక్యతను కొనసాగించడానికి ఒక కోర్ గ్రూప్ వంటిది ఏర్పాటు చేయాలని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సూచించారు. మోడీ సర్కారు రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తున్న పరిస్థితుల్లో దాన్ని కాపాడుకోవాలనే దానిపై ఎవరు ఏమేరకు నిలబడతారన్నది తేలుతుందని సీతారాం ఏచూరి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య లౌకిక విలువలపై నమ్మకం వున్నవారంతా ఒక తాటి పైకి రావాలని శరద్ పవార్ చెప్పారు. సమాఖ్య వ్యవస్థను కాపాడుకోవడానికి దేశవ్యాపిత పోరాటం అవసరమని తమిళనాడు సి.ఎం స్టాలిన్ చెప్పారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడినప్పుడు కాంగ్రెస్ తరపున గతంలో అహ్మద్ పటేల్ ప్రతిపక్షాలతో సమన్వయం చేస్తుండేవారని ఇప్పుడు శరద్ పవార్‌కే ఆ పని వదిలేశారని చెబుతూ ఉమ్మడి కృషి అవసరాన్ని బలపర్చారు. నాయకత్వం ఎవరిదనేది ఇప్పుడు సమస్య కాదని కూడా సమావేశంలోపాల్గొన్న నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ఢిల్లీలో పాలకపార్టీ అయిన ఆప్‌ను ఆహ్వానించలేదు గాని ఆ పార్టీ కూడా బిజెపిపై పోరాటం అవసరమని వ్యాఖ్యానించింది. ఇప్పటివరకూ జరిగిన ఏ సమావేశంలోనూ పాల్గొనని బిఎస్‌పిని ఆహ్వానించలేదు. తెలుగు రాష్ట్రాలలో పాలక పార్టీలైన టిఆర్ఎస్, వైసీపీ, టిడిపిలు ఈ సమావేశాలలో పాల్గొనలేదు. కపిల్ సిబాల్ విందుకు టిడిపి వైసీపీ ప్రతినిధులు కొందరు హాజరైనారనే దానిపై భిన్న కథనాలున్నాయి (మమతా బెనర్జీ జరిపిన ఒక వెబ్ సమావేశానికి టిఆర్ఎస్ ఎం.పి కేశవరావు హాజరైనారు. బిజెడి కూడా దూరంగానే వుంది). వివిధ పార్టీలకు ఆయా రాష్ట్రాలలో కాంగ్రెస్‌తో సంబంధాలు ఎలా వున్నాయనే దానికీ జాతీయ స్థాయిలో జరగాల్సిన ఈ ఉమ్మడి పోరాటానికి సంబంధం లేదని కూడా సమావేశంలో ఒక అభిప్రాయం వ్యక్తమైంది. ఇవన్నీ ఆచరణలో ఎలా పరిణమించేది చూడవలసే వుంటుంది. ఈలోగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి యాత్రకు ఏపి ముఖ్యమంత్రి జగన్ స్వాగతం పలకడంలోనూ రాజకీయ సంకేతాలు అందరూ గమనించారు. ఆయన మాత్రం తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వాలపై తీవ్రంగానే ధ్వజమెత్తారు. ఇదొక రాజకీయ వైపరీత్యం.

చిన్న చిన్న విషయాలు ఎలా వున్నా కాంగ్రెస్, వామపక్షాలు, ప్రాంతీయ పార్టీల ముఖ్యమంత్రులు, సీనియర్ నాయకులు ఇంతమంది ఒక వేదికపై నుంచి దేశ ప్రజలను పీడించే 10 అంశాలపై ఉమ్మడి కార్యాచరణకు పిలుపునివ్వడం ఆహ్వానించదగిన పరిణామం. ఉత్తర ప్రదేశ్‌తో సహా అయిదు రాష్ట్రాల ఎన్నికలు కూడా బిజెపి కి పెద్ద సవాలుగా వున్నాయి. ప్రధాని మోడీ ప్రజాదరణ రేఖ ఆరు నెలల్లోనే 66 నుంచి 24 పాయింట్లకు పడిపోయిందంటే అసంతృప్తి ఎంత తీవ్రంగా వున్నదీ విదితం. ఈ ప్రజా స్పందనకు ఒక రూపం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతిపక్షాల పైనే వుంటుంది. దేశవ్యాపితంగా బిజెపి ప్రభుత్వ ఏకపక్ష పోకడలు, మతతత్వ వ్యూహాలు, కోవిడ్ తాకిడి వాక్సిన్‌ల కొరత, ఆర్థిక దిగజారుడు, ఉపాధి కొరత వంటి పది సమస్యల పరిష్కారంకై పది కోర్కెలతో వచ్చే నెలలో ఈ పార్టీలు దేశవ్యాపితంగా జరిపే ఆందోళన ప్రభావం చాలా వుండబోతుంది. ఈ ప్రయాణం ఎంత సంక్లిష్టమైనా, ఎన్ని ఇబ్బందులతో కూడినదైనా ఇది ముందుకు సాగి దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఆశిద్దాం.

# మైలవరంలో పందుల స్వైర విహారం

ప్రమాదాల బారిన పడుతున్న ద్విచక్ర వాహనదారులు
మైలవరం పురవిధుల్లో విచ్చలవిడిగా పందుల సంచారం
పెంపకం దారులకు ఎన్నిసార్లు అధికారులు నోటీసులు జారిచేసిన ఫలితం శూన్యం
సీజనల్ వ్యాధుల సమయం కావడంతో బేంబేలెత్తి పోతున్న పట్టణ ప్రజలు
పందుల సంచారం కట్టడి చేయడం లో అధికారులు విఫలం

మైలవరం,ప్రజాపాలన ప్రతినిధి : మండల కేంద్రమైన మైలవరంలో పందుల సంచారం రోజు రోజుకీ విచ్చలవిడిగా పెరగటంతో తరుచు ద్విచక్ర వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.ఒకవైపు సీజనల్ వ్యాధుల కాలం అవడంతో నివాసాల మధ్య పందుల సంచారం ఎక్కువగా ఉండటంతో అనేక మంది రోగాల బారిన పడుతున్నారు. దీనికితోడు రాత్రి సమయాలలో ప్రధాన రహదారులలో సైతం పందులు సంచరించడంతో వాహనదారులు తరచు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల మైలవరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే సబ్ ఇన్స్పెక్టర్ జీపు డ్రైవర్ అయిన భార్గవ్ స్టేషన్ నుంచి తన ద్విచక్రవాహనంపై సెంటర్ కు వస్తుండగా పోలీస్ స్టేషన్ సమీపంలో ఆకస్మాత్తుగా పందుల గుంపు రోడ్డు పైకి వచ్చి వాహనాన్ని ఢీకొట్టడంతో వాహనం అదుపుతప్పి రోడ్డు పై పడింది. ఈ ప్రమాదంలో భార్గవ్ కుడికాలికి తీవ్ర గాయలు అయి ఆసుపత్రి పాలయ్యాడు. గతంలో కూడా స్టేషన్లో పనిచేసే పోలీసు సిబ్బందికి పందుల స్వైర వ్యవహారం వల్ల గాయాలైనట్లు సమాచారం. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వాటి సంచారం తో ద్విచక్ర వాహనాదరులు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు.



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



పిట్టలవాని పాలెం, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: బిపిట్టలవాని పాలెం మండల పరిధిలోని గ్రామాలలో ఆదివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోదర సోదరీమణుల అనురాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగలో తమ అనురాగాలు, ఆప్యాయంతలను చాటుకున్నారు. అన్నదమ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించగా వారికి కానుకలను అందించారు. మెట్టినింటి నుండి పుట్టింటికి రాఖీలు కట్టేందుకు మహిళలు పెద్దఎత్తున రావడంతో ఆనందోత్సహాల నడుమ పండుగ ఘనంగా జరిగింది.








# శ్రీ దత్త హాస్పిటల్ పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్య సేవలు అందించటం సంతోషకరం: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**22 నుండి 29 వరకు శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత మెగా వైద్య శిబిరం**

నరసరావుపేట, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు పేద మధ్యతరగతి కుటుంబాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయాలు అందిస్తున్నారని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ దత్త హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శాసన సభ్యులు డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఆసుపత్రి ప్రాంగణంలో కేక్ కట్ చేసి డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్, డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వర్ ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అధునాతన పరికరాలతో పల్నాటి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న శ్రీ దత్త హాస్పిటల్ వారికి అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. గుండె జబ్బులు వారికి ఎంతో కష్టపడి అధునాతన పద్ధతి ద్వారా ఆపరేషన్ చేయించి రోగి ప్రాణాలన కాపాడుతున్నారని అన్నారు . దత్త హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించటం పేద,మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. అధిక లాభాపేక్ష లేకుండా సేవ చేస్తున్నా దత్తా ఆసుపత్రి యజమానులకు నా ధన్యవాదాలు తెలిపారు. క్లిష్టమైనా శస్త్రచికిత్సలు చేయటం లో దత్తా ఆసుపత్రి కి సాటి ఎవరు లేరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి ఎండి డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ , డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నున్న గ్రామ సమీపంలో జగనన్న కాలనీని మల్లాది విష్ణు కార్పొరేటర్ల తో కలిసి సందర్శన

విజయవాడ,ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామీణం నున్న గ్రామ సమీపంలో నిర్మించతలపెట్టిన జగనన్న కాలనీ స్థలాలు విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని పలు కార్పొరేటర్ల తో కలిసి సందర్శించారు. విజయవాడ నగర పరిధిలో సుమారు 15 వేల మంది లబ్ధిదారులకు మొదటి విడత వీలైనంత త్వరిత గతిన ఇల్లు నిర్మాణం చేసి ఇచ్చే ఆలోచనలో ఉన్నామని, ఏడాదిలోపు లబ్ధిదారులకు తప్పనిసరిగా మొదటి విడత గృహప్రవేశాలు జరిగేలా శరవేగంగా పనులు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు చెప్పారు. సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకు చెందిన లబ్ధిదారులు ఇక్కడ ఇళ్ల నిర్మాణం పనులు చేపడుతున్నారు కాబట్టి వారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా స్థానిక కార్పొరేటర్ ప్రజాప్రతినిధులు బాధ్యులను చేస్తున్నామని నాణ్యమైన ఇళ్ల నిర్మాణం చేసి లబ్ధిదారులకు అందజేయటానికి కార్యచరణ చేస్తున్నామని ఎమ్ ఎల్ ఏ మల్లాది పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నగర డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి పలు డివిజనల్ కార్పొరేటర్లు పాల్గొన్నారు...

## పేకాట రాయుళ్లు పై దాడి.. ఆరుగురి అరెస్ట్



ఒంగోలు, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని వెన్నూరు గ్రామంలో పేకాట రాయుళ్లపై దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై వి రాంబాబు తెలిపారు. వివరాల ప్రకారం ఆదివారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై దాడి నిర్వహించి వీరి వద్ద నుంచి 5,170 రూపాయలు, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా సినీ నటుడు, మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయపాటి రంగారావు జన్మదిన వేడుకలు



నరసరావుపేట,ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: లిమెగాస్టార్ చిరంజీవి ఫాన్స్ ఆధ్వర్యంలో సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఆదివారం స్థానిక గుంటూరు రోడ్ లోని రంగ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ ని కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో పైకెదిగిన మీ సినీ ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. మీ సేవా కార్యక్రమాలతో సమాజంలో ఒక ఒరవడి తెచ్చారు. మీరు మరెన్నో ఆనందకరమైన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. నరసరావుపేట మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు తనయుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రాయపాటి రంగారావు జన్మదిన వేడుకలు నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు పాల్గొని పుట్టినరోజు కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజకీయంగా, అజాతశత్రువుగా నిలిచిన రాయపాటి సాంబశివరావు గారి తనయులు రాయపాటి రంగబాబు తండ్రిని ఆదర్శంగా తీసుకుని చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని తెలియచేసారు. ఇలాంటి పుట్టినరోజులో మరెన్నో జరుపుకోవాలి ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,బడే బాబు,పార్లమెంట్ అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మెడబలిమి నవీన్,పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్,బడే బాబు, యాడ్స్ వాలి, మబు,చిన్న,బాషా, సుభాని,ముంద్రు శివ కోటి,ఖలీల్,రమేష్, నాగార్జున, ఐల గోపి తదితరులు పాల్గొన్నారు.

## చెల్లెమ్మల కోరిక సిపిఎస్ విధానాన్ని రద్దు చేయవా అన్న?: ఎపి గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్

**ముఖ్యమంత్రి చిత్ర పటానికి రాఖీ కట్టి అర్ధించిన నర్సులు**



విజయవాడ, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి రాఖీలు కట్టి జగనన్న సిపియస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఆదివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎపి గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి రాఖీలు కట్టి సిపిఎస్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో ఆదివారం ఏపీ గౌర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ మంజుల దేవి ఆధ్వర్యంలో నర్సులు సీఎం జగన్మోహన్ రెడ్డికి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి నర్సులు రాఖీలు కట్టారు. ఎన్నికల ముందు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు స్టాఫ్ నర్సులు సి . గీత. రమాదేవి. వినీత. ప్రతిమ. హప్సిబా. కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



ఇబ్రహీంపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక అన్నమ్మ దివ్యాంగుల సేవా సంస్థ కార్యాలయంలో ఆదివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు విద్యార్థినులు రాఖీలు కట్టి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు దాసరి వసంత కుమారి మాట్లాడుతూ ఆడపిల్ల ఇంటికి భారం కాదని, ఇంటికి బాధ్యత, ఇంటికి వెలుగు అన్నారు. ఆడపిల్లల్లో అక్షరాస్యతా శాతం పెరిగితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆడపిల్లలకు అందరూ రక్షణగా ఉండే విధంగా అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం



ఒంగోలు, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఎల్లూరు అంకయ్య దగ్గర అక్రమంగా ఉన్న పన్నెండు మద్యం సీసాలను స్వాధీనపర్చుకున్నట్లు సింగరాయకొండ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎం సుకన్య తెలిపారు. ఆదివారం హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు, కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, ప్రసాద్, బర్నాబాస్, బాలాజీరావులు కలసి ఎల్లూరి అంకయ్య ఇంటిలో దాడులు నిర్వహించగా 12 మద్యం సీసాలు లభించగ, మద్యంతో పాటు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ఒంగోలు, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను ఆదివారం కొండపి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వి రాంబాబు వివరాల ప్రకారం విక్కిరాలపేట కు చెందిన సీహెచ్ హరికృష్ణ అనే వ్యక్తి ఇసుకను ట్రాక్టర్ తొ చోడవరం గ్రామానికి తరలిస్తుండగా కొండపి ఎస్సై, కానిస్టేబుల్స్ పట్టుకొని సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

## ఘనంగా మొహరం అన్నదాన కార్యక్రమం



పొన్నూరు, ఆగస్టు22 ప్రజా పాలన ప్రతినిధి:పొన్నూరు పట్టణంలో ఆదివారం మొహరం మిలాద్ అనంతరం పదకొండవ రోజు మార్కెట్ సెంటర్ జండా చెట్టు వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి జరత్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జండా చెట్టు ప్రెసిడెంట్ జైనుల్లా మాట్లాడుతూ ఇమామ్ హుస్సేన్, ఇమామ్ హసేన్ ల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది మొహరం అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. 700 మంది పేదలకు అన్న దానం చేసినట్లు జైనుల్లా తెలిపారు.



ఏలూరు, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు శాసనసభ్యులు కొటార్ అబ్బయ్య చౌదరి గారు తన కళ్లెదుటే ఎదిగి, ప్రజా సేవయే జీవన విధానంగా మార్చుకున్న తమ్ముడు శ్రీ అబ్బయ్య చౌదరి గారికి ఆప్యాయతతో రాఖీ కడుతున్న వారి సొంత అక్క శ్రీమతి క్రొత్తపల్లి వెంకటలక్ష్మీ.



**రాఖీ పౌర్ణమి సందర్భంగా విజయవాడలోని జేసీ క్యాంప్ కార్యాలయంలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ గారికి రాఖీ కట్టిన జాయింట్ కలెక్టర్ మాధవీలత**

# ఆత్మీయబంధాలకు సోదర బంధానికి ప్రతీక రాఖీ పండుగ: మంత్రి పేర్ని నాని

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: అమ్మలోని "అ", నాన్నలోని "న్న" కలిస్తే అన్న అని...అమ్మ కురిపించే ఆప్యాయత, నాన్న కల్పించే భద్రతల రెండింటిని అన్నయ్యలు తమ చెల్లెళ్లకు కల్పించాలని , ఆత్మీయబంధాలకు ప్రతిబింబంగా జరుపుకునే రాఖీ పండుగ సోదర బంధానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) నిర్వచించారు.

ఆదివారం ఉదయం ఆయన తన కార్యాలయం వద్దకు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలుసుకొని వారితో ముఖాముఖిగా మాట్లాడారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గూర్చి అడిగి తెలుసుకొని ఎన్నో సమస్యలకు మంత్రి పేర్ని నాని అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. తొలుత రాఖీ పూర్ణిమ సందర్భంగా గిలకలదిండికి చెందిన విశ్వనాథపల్లి పైడమ్మ వీరబాబు, పీతా దుర్గా , హెూమ్ గార్డు దుర్గా తదితర మహిళలు మంత్రి పేర్ని నాని ముంజేతికి రక్షాబంధన్ కట్టారు, అనంతరం ఆయన వారికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వం మహిళలకు ఉన్నత స్థానం సమాజంలో కల్పించి వారిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగాల పరంగా దేశచరిత్రలోనే మహిళా సాధికారత విషయంలో ఎవ్వరూ వేయనన్ని ముందడుగులు వేసిన ఏకైన రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. దూరమవుతున్న మానవ సంబంధాలను పెంచడానికి, అనుబంధాలను చాటే మంచి సంప్రదాయ పండుగ రాఖీ పౌర్ణమి అని మంత్రి పేర్కొన్నారు. రాఖీ పండుగను వేడుకగానే కాకుండా బాధ్యతగా కూడా తీసుకోవాలని చెబుతూ, ప్రస్తుత రోజుల్లో మహిళలకు భద్రత కావాలని సోదరుల రక్షణను ఆశించే ఈ రాఖీ పండుగ అక్కాచెల్లెళ్లకు బాధ్యతగా ఉండేటట్లు చాటేదై ఉండాలన్నారు. ఏదో సరదాగా జరుపుకోకుండా విలువలతో, సంప్రదాయంతో, బాధ్యత, రక్షణగా సోదరులు దీనిని స్వీకరించి మహిళలందరికీ అండగా ఉండాలని మంత్రి పేర్ని నాని సూచించారు. మహిళలు వేధింపులకు గురవుతున్న సమయాల్లో పురుషులు సోదరభావంతో వారిని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ తరహా పండుగలు కుటుంబ సంబంధాల అంతరాలను తగ్గిస్తుందని, సోదర భావాన్ని ఇనుమడింపజేసేందుకు మహిళలు తమ సోదరులకు రాఖీ బంధనం చేయడం మంచి ఆనవాయితీ అని ఆయన అన్నారు. కేవలం బహుమతులకు పరిమితం కాకుండా ఆత్మీయతను పంచే రాఖీ పండుగ అంటే తనకెంతో ఇష్టం అని మంత్రి పేర్ని నాని తెలిపారు. అన్నదమ్ములకే కాకుండా చుట్టుప్రక్కల వారికి సోదరభావంతో రాఖీలు కట్టాలని దీంతో మన చుట్టూ ఉన్న సమాజం మంచి భావనతో ఒక కుటుంబంలాగా ఉండే అవకాశం ఉందని అంటూ వాట్సప్, ఈమెయిల్స్‌తో కాకుండా మహిళలు తమ తమ పుట్టింటికి వెళ్లి అన్నదమ్ములకు రాఖీలు కడితే సోదరులకు కలిగే ఆ ఆనందం మాటల్లో చెప్పలేనిదని ఆయన ఈ సందర్భంగా అన్నారు.ఆంధ్రప్రదేశ్ సి పి ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు మంత్రి పేర్ని నానికి రక్షా బంధన్ చేతికి కట్టి ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసారు. సి పి ఎస్ ను రద్దు చేయాలని ఈ సమస్య మీద దృష్టి పెట్టి లక్షలాది ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరుతూ మెమోరాండం సమర్పించారు.

సి పి ఎస్ మహిళా నాయకులు ఉజ్వల, పి.శాంతిలక్ష్మి,వి.వరలక్ష్మి, రాష్ట్ర సిపిఎస్ అధ్యక్షుడు దాస్, రాష్ట్ర నాయకులు పేపేటి సత్యనారాయణ, అర్జా నాగరాజు,బడుగు లంకేశ్,తమ్మి నాగరాజు తదితరులు మంత్రి పేర్ని నాని ను కలిశారు.



## వసతి గృహా విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు




వేటపాలెం, ఆగష్టు 22 (ప్రజాపాలన ప్రతినిధి): వేటపాలెం ఎయిమ్ ఫర్ సేవ జీ వి కే సి విద్యార్థుల వసతి గృహం లోని విద్యార్థులకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యురాలు డాక్టర్ ప్రత్తి వెంకట సాయి సుస్మిత ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు పాఠశాలలు తిరిగి ప్రారంభించిన సందర్భంగా విద్యార్థులు వసతి గృహానికి తిరిగి విచ్చేసిన వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు సామాజిక దూరం పాటిస్తూ, మాస్క్ ధరించాలని కోరారు. వసతి గృహానికి విచ్చేయగానే చేతులు, కాళ్ళు పరిశుభ్రం చేసుకొవలన్నారు. శీతలపానీయలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఊపిరితిత్తుల, నెమ్ము వైద్య నిపుణురాలు కాబట్టి విద్యార్థులకు ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పరిక్షలు అనంతరం మందులు అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బారావు, సభ్యులు వెంకట సాయి స్నేహ మల్లిక, పెనుగొండ సత్యవాణి, శరత్ బాబు, రావి మస్తానరెడ్డి, వసతిగృహం ప్రేరక్ సుబ్రహ్మణ్యం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా రాఖీ వేడుకలు



పొన్నూరు, ఆగస్టు22 ప్రజా పాలన ప్రతినిధి:పొన్నూరు పట్టణం వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆదివారం రాఖీ పండగ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పొన్నూరు మున్సిపల్ మాజీ మహిళా కౌన్సిలర్ల తో పాటు వార్డ్ సచివాలయ మహిళా సిబ్బంది ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు రాఖీలు కట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కిలారి రోశయ్య మాట్లాడుతూ ఒక కొమ్మకు పూచిన పూలను కలిపే దారమైన రాఖీ తోబుట్టువుల ప్రేమను లోకాన చల్లని పున్నమి వెలుగులుగా పంచుతూనే ఉంటుందని అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగేనని అందరిని దీవించి రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవస్థానానికి నూతన కమిటి ఎన్నిక



వేటపాలెం, ఆగష్టు 22 (ప్రజాపాలన ప్రతినిధి): స్థానిక శ్రీ రాజ్యలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన నిర్వాహక కమిటిని శ్రీ వెంకటేశ్వర భక్త సమాజానికి ఆదివారం దేవస్థానం ఆవరణలో సర్వసభ్య సమావేశంలో ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలో పూర్వ అద్యక్షులు సాభినేని లలితబాబునే ఏకగ్రీవంగా తిరిగి అద్యక్షులుగా ఉన్నుకోవడం జరిగిందన్నారు. ఉపాద్యక్షులుగాసాయిని లక్ష్మీ నారాయణ, పొగడదండ వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా పల్లక సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు గా అందే అంజయ్య, చుండూరి శివరామ కృష్ణ, కొశాధికారిగా బాణాల ఉమామహేశ్వరరావును ఎన్నుకోవడం జరిగిందని వెంకటేశ్వర భక్త సమాజ సర్వసభ్యులు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులు తమపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మెగాస్టార్ జన్మదిన సందర్భంగా రిక్షా కార్మికులకు సహాయం



వేటపాలెం, ఆగష్టు 22 (ప్రజాపాలన ప్రతినిధి): మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా ఉగ్గిరాల నరసింహారావు అధ్వర్యంలో ఆదివారం రిక్షా కార్మికులకు సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు పాల్గొని ఆయన చేతుల మీదుగా సుమారు 50 మందికి పైగా బనియన్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రిక్షా కార్మికులకు ఉగ్గిరాల నరసింహ రావు దాతృత్వంతో ఇస్తున్న ఎరుపు రంగు బనియన్స్ శ్రమశక్తికి నిదర్శనంగా ఉందన్నారు. రిక్షా కార్మికులలో ఐక్యత ఉండాలన్నారు. అనంతరం దాత నరసింహ రావు మాట్లాడుతూ ఈ రోజు సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా చిరంజీవి ప్రజలకు చేస్తున్న సేవకు ప్రేరణగా తీసుకొని తన వంతు కార్మికులకు సహాయం చేస్తున్నానన్నారు. ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయం చేస్తే కొంత మేరకు పేదరికం నిర్మూలించవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు,రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

# ఆఫ్ఘనిస్తాన్ సంక్షోభానికి కారణమెవరు.. ?

**డాక్టర్ ఎం.సురేష్ బాబు, అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక**



అమెరికా సామ్రాజ్యవాదులు తమ సొంత దేశంలో తీవ్రమైన అర్థిక సంక్షోభం ఎదుర్కొంటూ, తమ దుర్మార్గమైన యుద్ధోన్మాద చర్యల పై ప్రజల నుండి తీవ్రమైన ఆగ్రహావేశాలను చవిచూస్తున్నారు. ఇంకోవైపు, అత్యంత అవినీతికరమైన అపఖ్యాతి పాలైన తమ తొత్తు అయిన ఆఫ్ఘన్ ప్రభుత్వాన్ని ఇంకేమాత్రం వెనకేసుకొని రాలేక అమెరికా సామ్రాజ్యవాదులు తాలిబన్లతో రహస్య ఒప్పందం కుదుర్చుకున్న, నేటి అత్యంత ప్రగతి నిరోధక ఇస్లామిక్ ఛాందసవాద శక్తి అయిన తాలిబన్లకు అధికారాన్ని బదలాయించారు. గతంలో ఆఫ్ఘనిస్తాన్ లో అభివృద్ధి అవుతున్న ప్రజాస్వామ్య ఉద్యమాన్ని నిర్వీర్యం చేయడానికి అమెరికా సామ్రాజ్యవాదులు పెంచి పోషించిన ఈ శక్తినే నేడు తమ సామ్రాజ్యవాద ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కొరకు అమెరికా సామ్రాజ్యవాదులు, మధ్యయుగాల అంధకార వాద భావజాలం కలిగి ఉండి, ప్రజలను టెర్రర్ చేయడం మాత్రమే తెలిసిన అత్యంత పాశవిక శక్తి అయిన తాలిబన్లతో స్వతంత్ర పిపాసులు ఆఫ్ఘన్ ప్రజలను, కట్టిపడేయడం చాలా దిగ్భ్రాంతిని కలిగించే విషయం. ధార్మిక ముసుగు వెనుక ఉన్న ఆ వికృతత్వం, ఉన్మాదం బాగా పెరిగిపోయి, మారణహోమం జరుగుతుంటే అప్పుడు మనం మేలు కుంటాం. అప్పుడు మేలుకున్నా ప్రయోజనం ఉండదు. మనం కూడా లెక్కల్లో లేని శవాలం అవుతాం.

తాలిబన్లు అధికారం చేజిక్కించుకోవడంతో, ఆఫ్ఘన్ ప్రజల ప్రజాస్వామ్య ఆశయాలను అణచివేసే పాశవిక మధ్యయుగాల నాటి ఇస్లామిక్ పాలనను స్థాపించడమే కాకుండా వివిధ దేశాలలోని ఫాసిస్టు సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ పాలకుల అండదండలు ఉన్న అన్ని మతోన్మాద ఛాందసవాద శక్తులకు బలం చేకూర్చినట్లైంది. శక్తివంతమైన సోషలిస్టు శిబిరం కూలిపోయిన పరిస్థితిని, కార్మికవర్గ ఉద్యమాలు, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు బలంగా లేని నేటి పరిస్థితిని ఆసరాగా చేసుకొని విప్లవోద్యమాలను అణచి వేయడానికి శాస్త్రీయ, ప్రజాతంత్ర, లౌకికవాద ఆలోచనా ప్రక్రియ యొక్క అభివృద్ధిని దెబ్బతీస్తుందన్న విషయం అందోళన కలిగిస్తున్నది. ప్రజాస్వామ్య భావాలతో ప్రభావితం అయిన ఆఫ్ఘన్ ప్రగతికర ప్రజాతంత్ర శక్తులు తమ దేశంలో విప్లవోద్యమాలను నిర్మించాలన్న సంకల్పంతో ఐక్యంగా తిరుగుబాటు చేసి తాలిబన్ల ప్రగతినిరోధక పాలనను అంతమొందిస్తాయని ఆశిద్దాం.

ఎప్పుడైనా ఒకటే థంబ్ రూల్. సమాజంలోని తోటి మనుషులకు ఇబ్బంది కలుగజేయకుండా, సహజ వనరులను పాడుచేయకుండా జీవనం సాగించడం పౌరుల బాధ్యత. ఆ ఒక్క బాధ్యత పాటించినంత వరకూ వ్యక్తులు ఎలా బతకాలి అనే స్వేచ్ఛ వ్యక్తుల చేతుల్లోనే ఉండాలి. అటువంటి వ్యక్తిగత స్వేచ్ఛను తొక్కి పెట్టే మతాలు, సిద్ధాంతాలు ఎప్పటికైనా మానవ వినాశనానికే దారి తీస్తాయి.

పౌరులందరికీ సమాన స్వేచ్ఛలను హామీ ఇచ్చే ఒక ఆధునిక రాజ్యాంగం లేకుండా, చట్టాలను పక్షపాతం లేకుండా అమలు చేయగల పటిష్ట రాజ్య యంత్రాంగం లేకుండా, వివక్ష చూపకుండా అందరి హక్కులను హృదయపూర్వకంగా గౌరవించే పౌరసమాజం లేకుండా, భిన్నాభిప్రాయాలను నిర్భయంగా, హేతుబద్ధంగా చర్చించుకోగలిగే సార్వజనిక క్షేత్రం లేకుండా, భిన్న అభిరుచులను, భిన్న విశ్వాసాలను ( ఎవరి మానవ హక్కులకు భంగం కలగనంత వరకూ) ఆదరించగల సాంస్కృతిక వికాసం లేకుండా....

ఏ సమాజమూ తాలిబానీకరణ నుండీ తనను తాను కాపాడుకోలేదు.

ఈ అపాయకరమైన దారిలో భారత సమాజం చాలా వేగంగా ప్రయాణిస్తోంది అన్నది గమనించని వారికి ఆఫ్ఘనిస్తాన్ పరిణామాల గురించి బాధపడే అర్హత ఉండదు.






## బులియన్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మెను జయప్రదం చేయండి

**రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్**

నరసరావుపేట, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: దేశవ్యాప్తంగా సోమవారం తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్ అసోసియేషన్ సభ్యులకు పిలుపునిచ్చారు ఆదివారం నర్సరావుపేట లోనే బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆఫీస్ లో జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయ కుమార్ మాట్లాడుతూ ప్రతి వస్తువును బిస్ హాల్ మార్కు కు అప్లోడ్ చేయాలని నిబంధనలు ఉన్నాయని అక్కడ డౌన్లోడ్ అయిన తర్వాత వ్యాపారస్తులకు హాల్మార్క్ వేస్తున్నారని ఇది ఇబ్బందికరమైన పరిస్థితే అన్నారు. దేశవ్యాప్తంగా 841 జిల్లాలు ఉన్నాయని, అందులో 256 జిల్లాలలో మాత్రమే హాల్మార్క్ సెంటర్స్ ఉన్నాయన్నారు. హాల్ మార్క్ ను వ్యాపారస్తులు అందరూ స్వాగతిస్తున్నారని, హెచ్ యు ఐ డి ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కష్టమర్లకు హాల్మార్క్ ఆభరణాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామన్నారు. అదేవిధంగా వెండి ఆభరణాలకు హాల్మార్క్ తీసుకోవాలని ప్రభుత్వం నిబంధన పెట్టిందని దీనికి కూడా వ్యాపారస్తులు సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బులియన్ మర్చంట్స్ పట్టణం ప్రధాన కార్యదర్శి కాపులపల్లి ఆదిరెడ్డి ,జాయింట్ సెక్రెటరీ కొత్తమాసు పేరయ్య, కోశాధికారి దేసు రజిని కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ హత్య కేసులో కొత్తమలుపు



విజయవాడ, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: పారిశ్రామిక వేత్త రాహుల్ హత్య కేసులో కొత్తమలుపు కొనసాగుతోంది. ఆర్థిక సమస్యల నేపథ్యంలో హత్య జరిగినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివకే ఈ కేసులో కీలక నిందితుడు విజయ్ పోలీసుల ముందు లొంగిపోయాడు. ఐదుగురిని పోలీసులు విచారిస్తున్నారు. విజయ్‌పై పోలీసులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు తెలుస్తోంది. హత్యకు గురైన రాహుల్ వద్ద విజయ్ 19 కోట్లు పెట్టుబడిపెట్టినట్లు సమాచారం. విజయ్ కూతురికి మెడికల్ సీటు ఇప్పిస్తానని రాహుల్ 6 కోట్లు తీసుకున్నాడనే ఆరోపణలున్నాయి. రాహుల్‌పై విజయ్ ఒత్తిడి తీసుకువచ్చినా ఫలితం దక్కలేదనే ప్రచారం జరుగుతోంది. కొంతకాలంగా ఆర్థిక వ్యవహారాల్లో తేడా రావడంతో గొడవలు జరిగినట్లు తెలుస్తోంది. ఆర్థిక విభేదాల వల్లే హత్య జరిగినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మదనపల్లెలో యువకుల వీరంగం

చిత్తూరు,ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: మదనపల్లెలో యువకుల వీరంగం సృష్టించారు. మద్యం మత్తులో రోడ్డుపై కత్తులతో యువకుల హల్‌చల్ చేశారు. రోడ్డుపై వెళ్తున్నవారిపై కత్తులతో దాడికి యత్నించారు. ఈ ఘటనలో నలుగురికి తీవ్రగాయాలు అవడంతో చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

# అంతరాల తొలగింపే... అసలు లక్ష్యం



సంపన్న దేశాల్లో రైతాంగ వ్యవసాయాన్ని పారిశ్రామిక వ్యవసాయం విధ్వంసం చేసింది. ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛా మార్కెట్లు వ్యవసాయాన్ని తీవ్ర దుఃస్థితిలోకి నెట్టాయి. ఆ చేదు అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని దేశీయ సంస్కరణలను తిరగ రాసుకోవలసిన అవసరం ఉంది. ప్రజారోగ్యం, విద్య, వ్యవసాయ అభివృద్ధి విషయంలో పెరుగుతున్న అవసరాలను పెంపొందించడమే సంస్కరణల విధి. 'సంస్కరణల పట్ల ఆనందం వ్యక్తం చేయడానికిది సమయం కాదు. వాటిని మరింత లోతుగా పరిశీలించి ఆలోచించాల్సి ఉంది. 1991లో ఏర్పడిన సంక్షోభం కన్నా మించిన ప్రమాదకర పరిస్థితి దేశాన్ని ఆవరిస్తోంది' అంటూ నాటి సంస్కరణల్లో ప్రధానభూమిక పోషించిన మన్మోహన్ సింగ్ చేసిన తాజా ప్రకటన సంస్కరణల సమర్థకులకు కనువిప్పు. మూడు దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఆర్థిక సంస్కరణల 30వ వార్షికోత్సవ సంబరాలను జరుపుకుంటూ ఆహా ఓహో అంటూ సంస్కరణల సమర్థకులు చంకలు గుద్దుకుంటున్న వేళ, నాటి సంస్కరణల ప్రధాన కర్త తదనంతరం దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మన్మోహన్ సింగ్ తాజా ప్రకటనలో నాటి సంస్కరణల పట్ల ఆనందంతో గంతులేయాల్సిన సమయం కాదనేశారు. 'సంస్కరణల పట్ల ఆనందం వ్యక్తం చేయడానికిది సమయం కాదు. వాటిని మరింత లోతుగా పరిశీలించి ఆలోచించాల్సి ఉంది. 1991లో ఏర్పడిన సంక్షోభం కంటే మించిన ప్రమాదకర పరిస్థితి దేశాన్ని ఆవరిస్తోంది'వాతావరణ మార్పుపై అంతర్ ప్రభుత్వాల ప్యానెల్ రూపొందించిన ఆరవ అంచనా నివేదిక తొలి ఇన్‌స్టాల్‌మెంట్‌కి సంబంధించిన అంతర్జాతీయ అధ్యయనం చేసిన ఒక ప్రకటన మానవజాతి మొత్తానికి ప్రమాద సంకేతాలను పంపించింది. ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ అంటోనియో గ్యుటెరెస్ స్పష్టంగా ఈ అంశంపై మాట్లాడుతూ, 'మనముందున్న సాక్ష్యాధారాలను తోసిపుచ్చలేం. గ్రీన్ హౌస్ ఉద్గారాలు మన భూఖండాన్ని ఆక్రమించేస్తున్నాయి. దీంతో వందల కోట్ల మంది ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయి' అని ప్రకటించారు. అయితే జీడీపీని మాత్రమే అభివృద్ధికి కొలమానంగా భావిస్తున్న నయా ఉదారవాద అర్థశాస్త్రం నేపథ్యంలో మన భూ ఖండం వాస్తవంగానే మండిపోతోందని గుర్తించడంలో ఈ నివేదిక విఫలమైంది. లేదా, ప్రపంచ జనాభాలో 1 శాతం సగం ప్రపంచం వెలువరించే ఉద్గారాలకు రెండు రెట్లకు పైగా ఎలా వెలువరిస్తోందన్న వాస్తవాన్ని ఎవరైనా ఎలా వివరించగలరు? మరొక 20 సంవత్సరాల్లో ప్రపంచ ఉష్ణోగ్రత 1.5 సెంటీగ్రేడ్ డిగ్రీల మేరకు పెరగనుండటాన్ని ఎవరూ కాదనలేరని ఈ నివేదిక హెచ్చరిస్తోంది. ఇప్పటికే 1.1 సెంటీగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగింది. మరొక 0.4 సెంటీగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగేందుకు ఇంకెన్ని సంవత్సరాల సమయం పడుతుందో నాకు తెలీదు. కాకుంటే, పారిశ్రామిక అభివృద్ధి ప్రారంభ సంవత్సరాల్లో మాదిరే ప్రపంచ వాతావరణం వేడెక్కుతోంది. దీన్ని బట్టి చూస్తే ఆర్థిక వృద్ధి నమూనాను రూపొందించిన మార్గం మౌలికంగానే లోపభూయిష్టంగా ఉందని తెలుపుతుంది. ప్రపంచ ఆర్థిక వేదికపై ఇంటర్నేషనల్ చారిటీ ఆక్స్‌ఫామ్ వరుసగా నివేదించిన అసమానతలపై నివేదిక మరొక అంతర్జాతీయ అధ్యయనంగా మనముందుకొచ్చింది. సంపన్నులు మరింత సంపన్నులెలా అవుతున్నారో, పేదలు మరింత నిరుపేదలుగా ఎలా మారిపోతున్నారో ఈ నివేదికలు స్పష్టంగా వివరించాయి. మన సంస్కరణలపై పునరాలోచన తక్షణం అవసరమనేందుకు ఇదొక బలమైన సూచికగా కనబడుతుంది. భారత్‌లో ఒక శాతం మంది చేతుల్లో ఉన్న సంపద, 73 శాతం జనాభా సంపద కంటే నాలుగు రెట్లు ఎక్కువగా ఉందన్న వాస్తవం ఒక్కటే... అసమానతలను తీవ్రంగా పెంచివేయడంలో ఆర్థిక సరళీకరణ పాత్రను అర్థం చేసుకోవచ్చు. ఇటీవలే అంతరిక్ష యాత్ర చేసిన జెఫ్ బెజోస్ రోజుకు 8 బిలియన్ డాలర్లను సంపాదిస్తూ కూడా అమెరికాలో స్టెనోగ్రాఫర్ చెల్లించే పన్ను కంటే తక్కువ పన్నును చెల్లిస్తున్నాడు. సంపన్నులు అపారమైన సంపదను పెంచుకోవడంలో ప్రపంచ ఆర్థిక సరళీకరణల నమూనా ఎలా తోడ్పడుతుందో ఇది స్పష్టంగా తెలుపుతుంది. భారత్‌లో కూడా ఈజీ మనీ, ఆర్థిక ఉద్దీపనలు స్టాక్ మార్కెట్‌లోకి వెళ్లిపోయాయి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కొట్టుమిట్టాడుతున్న సమయంలోనూ స్టాక్ మార్కెట్లు పుంజుకుంటున్నాయంటే ఆశ్చర్యపోవలసింది లేదు. అసమానత్వమే చెడు ఆర్థికవ్యవస్థకు సంకేతం. పబ్లిక్ సిటిజన్ సలహా బృందం మనకు చెప్పినట్లుగా అమెరికాలోని బడా టెక్ కంపెనీల సీఈఓల సామూహిక సంపద 2021లో 651 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ మొత్తాన్ని ఉపయోగించి ఉంటే ప్రపంచ క్షుద్బాధను నిర్మూలించవచ్చు. మలేరియాని మటుమాయం చేయవచ్చు. ప్రపంచం మొత్తానికి కోవిడ్ వ్యాక్సిన్ షాట్లను వేసి ఉండవచ్చు. అమెరికాలోనే ఇళ్లు లేని నిరాశ్రయుల సమస్యకు ముగింపు పలకవచ్చు. అప్పటికీ ఈ బిలియనర్ల వద్ద ఎంతో డబ్బు మిగిలే ఉంటుంది. భారత్‌లో ఒక శాతం సంపన్నుల వద్ద పోగుపడిన భారీ సంపదలో అతి చిన్న భాగాన్ని ఖర్చు చేయచేయగలిగితే మన దేశ దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి, దేశీయ ఆకలి చరిత్రను తుడిచిపెట్టడానికి సరిపోతుంది.

ఆర్థికవేత్త సుర్జిత్ భల్లా చెప్పినట్లుగా భారత్‌లో ఒక సంవత్సరం దారిద్ర్యాన్ని పూర్తిగా తొలగించాలంటే 48 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే చాలు. 2020 ప్రపంచ క్షుద్బాధా సూచిలో 107 దేశాల జాబితాలో భారత్ 94వ ర్యాంకులో ఉండటానికి మరో కారణం అవసరం లేదని నాకు అనిపిస్తుంది. అది కూడా మన ఆహార ధాన్యాల నిల్వలు పలు సంవత్సరాల పాటు దేశ అవసరాలకు సరిపోయేంత స్థాయిలో పోగుపడివుండటాన్ని ప్రత్యేకించి పరిశీలించాల్సి ఉంది. వ్యవసాయ దుస్థితి కొనసాగింపు కారణంగానే ఢిల్లీ చుట్టుపట్ల రైతుల తీవ్ర నిరసన చోటుచేసుకుంది. అందుకే మరింత కఠిన సంస్కరణలు చేపట్టడం కాదు. మానవీయ రూపంలో సంస్కరణలను తీసుకు రావటం ఇప్పుడెంతో అవసరం. ముఖ్యంగా ప్రజారోగ్యం, విద్య, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక వ్యత్యాసాల తగ్గింపు అవసరాలను తీర్చగల సంస్కరణలు కావాలిప్పుడు. ఆరోగ్యకరమైన, గౌరవప్రదమైన జీవితం అనేది ఆరోగ్యకరమైన పర్యావరణంతోపాటు పలు అంశాలపై ఆధారపడి ఉంటుంది. 2020 పర్యావరణ పనితీరు సూచీ ప్రకారం 180 దేశాల జాబితాలో భారత్ 168వ స్థానంలోకి పడిపోయింది. దీర్ఘకాలిక లక్ష్యాలతో ప్రజారోగ్య పరిరక్షణ, సహజవనరుల పరిరక్షణ, కర్బన ఉద్గారాల తగ్గింపుపై విశేషంగా కృషి చేసిన దేశాలు అత్యధిక ర్యాంకులను సాధించాయని ఈ సూచి తేల్చి చెప్పింది. అయితే సంపన్న దేశాలు ఈ సామాజిక, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను సాధించాయని చెప్పలేము. ఎందుకంటే పారిశ్రామిక యుగం ప్రారంభమైనప్పటినుంచి 63 శాతం కాలుష్య ఉద్గారాలను 90 కంపెనీలు మాత్రమే సామూహికంగా విడుదల చేశాయి. అంటే భారత ఆర్థికవేత్తలు, విధాన నిర్ణేతలు మరింత నిలకడైన, సమీకృత మార్గంపై కృషి చేయాల్సి ఉందని ఈ వాస్తవం స్పష్టం చేస్తోంది. ఆర్థిక సంస్కరణల అవసరం గురించి గుండెలు బాదుకుంటూ శోకన్నాలు పెడుతున్న వారికి సంస్కరణలు అంటే ప్రైవేటీకరణ అని మాత్రమే అర్థం కావడంతో దేశం మొత్తంగా ఐఎమ్ఎఫ్ నేతృత్వంలోని అంతర్జాతీయ ఉచ్చులో చిక్కుకుపోయింది. దీనికి బదులుగా, మధ్య, దిగువ తరగతుల్లోని మెజారిటీ జనాభా మరింతగా సంపాదించేలా మన విధానాలను మార్చాలి. అప్పుడు మాత్రమే భారీ ఎత్తున గ్రామీణ డిమాండును సృష్టించవచ్చు. 'వాషింగ్టన్ సమ్మతి' అనే స్పష్టమైన డిజైన్‌ను దాటి ముందుకెళ్లేందుకు ఒక చారిత్రక అవకాశాన్ని భారతీయ విధాన నిర్ణేతలు కోల్పోయారు. అలాగే వ్యవసాయాన్ని రెండో అభివృద్ధి చోదకశక్తిగా పరిగణించే తరహా దేశీయ ఆర్థిక సంస్కరణల నమూనాను చేపట్టే అవకాశం కూడా వీరు చేజార్చుకున్నారు. వ్యవసాయం నుంచి రైతాంగాన్ని పక్కకు నెట్టేయడానికి బదులుగా, వ్యవసాయాన్ని ఆర్థికవృద్ధి శక్తికేంద్రంగా మార్చడంపై మనం ఇకనైనా దృష్టి పెట్టాలి. ఈ కీలక మార్పు ఇప్పటికీ సాధ్యమే. సంపన్న దేశాల్లో వ్యవసాయ రంగాన్ని విధ్వంసం చేసిన పారిశ్రామిక వ్యవసాయం గుణపాఠాలను, ప్రపంచ వ్యాప్తంగా స్వేచ్ఛా మార్కెట్లు భారీ ఎత్తున సృష్టించిన వ్యవసాయ దుస్థితి నేర్పుతున్న పాఠాలను దృష్టిలో ఉంచుకుని ఆహార వ్యవసాయ వ్యవస్థను సమర్థంగా నిర్వహించగలిగిన స్థితిలోకి రైతులను తీసుకురావాలి. వీరందరికీ నిర్దిష్టధరపై హామీ ఇస్తూ స్థిర ఆదాయాన్ని అందుకునేలా సంస్కరణలను మార్చాల్సి ఉంది. ప్రజారోగ్యం, విద్య, వ్యవసాయ అభివృద్ధి విషయంలో పెరుగుతున్న అవసరాలను పెంపొందించడమే సంస్కరణల విధి.

# విశాఖపై ఇంత దుష్ప్రచారమా..?



రాబోయే ఎనభై ఏళ్ల కాలంలో విశాఖతోపాటు 12 నగరాల్లోకి సముద్రపు నీరు చొచ్చుకువస్తుందని నాసా నివేదిక హెచ్చరించిందన్న వార్త పట్టుకుని ఒక వర్గం మీడియా టీవీల్లోనూ, పత్రికల్లోనూ చేసిన విపరీత ప్రచారం అంతా ఇంతా కాదు. ఆ ప్రచారాన్ని చూస్తే అదేదో విశాఖపట్నం భవిష్యత్తులో మునిగిపోతుందేమోనన్న భయం కలుగుతుంది. ఒక ప్రముఖ పరిశ్రమ వెలువరించే కాలుష్యాన్ని సమర్థిస్తూ ఇదే మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. విశాఖకు వచ్చేసరికి మాత్రం లేనిపోని భయాలను పెంచాలని చేసిన ప్రయత్నంగా తెలిసిపోతుంది. విశాఖలో 2100 నాటికి సముద్రం 1.77 అడుగుల మేర పెరగవచ్చున్నది అంచనా. ఇదే కొంత ప్రమాదం అనుకుంటే ఈ ఎనభై ఏళ్లలో ప్రభుత్వాలు దానికి ప్రత్యామ్నాయాలు చేయలేవా? ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించిన విశాఖకు ముప్పు.. సముద్రంలో మునిగిపోయే నగరాల జాబితాలో విశాఖ కూడా ఉంది.. ఇది ఒక మీడియా చేసిన విపరీత ప్రచారం. తద్వారా విశాఖపట్నంపై వారికి ఉన్న ద్వేషాన్ని బయటపెట్టుకున్నారు. మళ్లీ అదే మీడియా మరో లైన్‌లో నగరంలో ఎత్తులో ఉన్న ప్రాంతాలు ముంపునకు గురికాకున్నా, చుట్టూ నీరు చేరడం వల్ల తీవ్ర నష్టం తప్పకపోవచ్చు. 2100 సంవత్సరం నాటికి విశాఖతో పాటు పన్నెండు నగరాలలోకి సముద్రపు నీరు చొచ్చుకు వస్తుందని నాసా నివేదిక హెచ్చరిక.. ఇలా సాగిన ఆ మీడియా కథనం టీవీలో విన్నా, పత్రికలో చదివినా, అదేదో విశాఖపట్నం భవిష్యత్తులో మునిగిపోతుందేమోనన్న భయం కలుగుతుంది. ఆ వార్తను పూర్తిగా చదివితే అసలు విషయం బోధపడుతుంది. విశాఖకు వచ్చే ప్రమాదం ఏమీ లేదని ఇట్టే అర్థం అయిపోతుంది. కావాలని ఆ మీడియా ఈ దిక్కుమాలిన ప్రచారం చేస్తోందని తెలుసుకోవడం కష్టం కాదు. మరి అదే మీడియా ఒక ప్రముఖ పరిశ్రమ వెలువరించే కాలుష్యాన్ని సమర్థిస్తూ పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. విశాఖకు వచ్చేసరికి మాత్రం లేనిపోని భయాలను పెంచాలని చేసిన ప్రయత్నంగా తెలిసిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా హిమపర్వతాలు పెరగడం, నదుల నీరు సముద్రంలో కలవడం, కాలుష్యం తదితర కారణాల వల్ల సముద్ర నీటిమట్టాలు మిల్లీమీటర్ల స్థాయిలో పెరుగుతాయని శాస్త్రజ్ఞుల అంచనా. ఎక్కడెక్కడ సముద్రం పెరిగే అవకాశం ఉందో చెప్పడం కూడా మంచిదే. నిజంగానే అది ప్రమాదకర స్థాయిలో ఉంటే హెచ్చరించడం కూడా పద్ధతే. కానీ ఉన్నవీ, లేనివీ రాసి, నగరాలు సముద్రంలో మునిగిపోతాయని, గతంలో ఇలాగే జరిగిందని అంటూ అసత్యాలు, అర్ధసత్యాలు ప్రచారం చేయడం మాత్రం ప్రజలకు తీరని ద్రోహం చేయడమే. ఇంతకీ చూస్తే దేశంలో ముంబై, చెన్నై, మంగళూరు తదితర తీరప్రాంత నగరాలు వచ్చే ఎనభై ఏళ్ల నాటికి పెరిగే నీటిమట్టం ఎక్కడా రెండు అడుగులు కూడా లేదు. అలాంటప్పుడు నగరాలు ఎలా మునకకు గురి అవుతున్నాయన్నది వివరించాలి కదా? విశాఖ నగరాన్నే తీసుకుందాం. విశాఖ సముద్రానికి అధిక ప్రాంతం కొండలు సరిహద్దులుగా ఉన్నాయి. అక్కడ జనావాసాలు అధికంగానే ఉన్నాయి. విశాఖలో ఏ పాయింట్‌లో తీసుకున్నా ఇరవై అడుగుల నుంచి నలభై అడుగుల ఎత్తున జనావాసాలు ఉన్నాయి. ఈ విషయాలు తెలుసుకుని వార్తలు రాయాలి కదా. విశాఖలో 2100 నాటికి సముద్రం 1.77 అడుగుల మేర పెరగవచ్చున్నది అంచనా. ఇది కూడా కొంత ప్రమాదం అనుకుంటే ఈ ఎనభై ఏళ్లలో ప్రభుత్వాలు దానికి ప్రత్యామ్నాయాలు చేయలేవా? ఏపీనే కాదు, దేశవ్యాప్తంగా ఈ సమస్య ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం చూస్తూ కూర్చుంటుందా? అమెరికా వంటి దేశాలలో కూడా ఇలాగే నగరాలు మునిగిపోతుంటే ఏమి చేయలేరా? అన్నది ఆలోచించాలి. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఇప్పటికే పెరిగింది. చంద్రమండలంలో నివసించవచ్చా అన్నదానిపై ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయి. అలాంటి దశలో ఈ చిన్న సమస్య అంత పెద్ద ప్రమాదం అవుతుందా? గతంలో 1977లో ఏపీలో దివిసీమ ప్రాంతంలో ఉప్పెన వచ్చి పదివేల మంది వరకు మృత్యువాత పడ్డారు. అప్పట్లో దానిని సరిగా ఊహించలేకపోవడం, తెల్లవారుజామున సంభవించడం వంటి కారణాల వల్ల అంత ప్రమాదం జరిగింది. ఆ తర్వాత ప్రభుత్వాలు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాయి. అప్పుడు దివిసీమను వదలి జనం వెళ్లిపోలేదు. వ్యవసాయంతో సహా ఎవరి వృత్తులు వారు నిర్వహించుకుంటున్నారు. ఇటీవలికాలంలో తుపానులు వస్తున్నాయంటే ముందస్తు హెచ్చరికలు చేస్తున్నారు. ప్రజలను లక్షల సంఖ్యలో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కమ్యూనిటీ కేంద్రాలను ఎన్నిటినో నిర్మించారు. ప్రత్యేకంగా విపత్తు నిర్వహణ దళాలను ఏర్పాటు చేశారు. అయినా కొన్నిసార్లు ప్రకృతి వైపరీత్యాలకు కొంత నష్టం జరగవచ్చు. కాదనం. అది ఎప్పుడైనా, ఎక్కడైనా జరగవచ్చు. కొద్ది సంవత్సరాల క్రితం జపాన్‌తో సహా పలుదేశాలలో సునామీ సంభవించింది. ప్రభుత్వాలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా నష్టం జరిగింది. మన దేశంలోనూ, ఏపీలోనూ సునామీ ప్రభావం చూపడం జరిగింది. అండమాన్ వంటి ప్రాంతాలలో తీవ్ర నష్టం వాటిల్లింది. అయినా అండమాన్ కోలుకుని యథావిధిగా జీవనం సాగిస్తోంది. ఇదంతా అనుభవం. సముద్రాలతోనే కాదు.. నదులతో కూడా అనేకసార్లు ఇబ్బందులు వస్తుంటాయి. గంగానది పొంగని ఏడాది ఉండదు. పట్నాతో సహా అనేక నగరాలు చాలా సమస్యలు ఎదుర్కొంటాయి. ఈ ఏడాది వారణాసి సైతం వరద ముంపున పడింది. అందువల్ల నగరాలను ఖాళీ చేస్తున్నారా? ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో కొండ చరియలు విరిగి పడడం నిత్యకృత్యం. ఉత్తరాఖండ్‌లో ఇళ్లకు, ఇళ్లు కొట్టుకుపోయిన ఘట్టాలు జరిగాయి. భూకంపం వచ్చి ఆ రాష్ట్రం అతలాకుతలం అయింది. దేశ రాజధాని ఢిల్లీ సైతం భూప్రకంపనలకు గురైంది. తాజాగా సిమ్లా హైవేలో కొండచరియ విరిగిపడ్డ ప్రమాదంలో పదిహేను మంది వరకు మరణించారు. అయినా అక్కడి ప్రజలు కొండలు వదలి వెళ్లిపోవడం లేదు. ఇక ఏపీకి వస్తే అమరావతి రాజధాని ప్రాంతం నిర్మాణాలకు అనువు కాదని నిపుణులు చెప్పారు. అయినా గత ప్రభుత్వం కొత్త టెక్నాలజీతో బాగా లోతుగా పునాదులు తీస్తోందని ఒక వర్గం మీడియా ప్రచారం చేసింది. కొండవీటి వాగు వంటి వాటి వల్ల వరదలు వస్తుంటాయి. ఆ వరద నీటిని తోడడానికి కొన్ని వందల కోట్లు ఖర్చు చేసి ఏకంగా ఒక లిఫ్ట్ స్కీమునే గత ప్రభుత్వం చేసింది కదా. కృష్ణా నది వరద పెద్ద ఎత్తున వస్తే కట్ట మీద ఉన్న ఇళ్లలోకి నీళ్లు వస్తాయని అందరికీ తెలుసు. అయినా అక్కడ భారీ విలాసవంతమైన భవనాలు వచ్చాయి. అలాంటి ఒక భవనంలోనే గత ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత చంద్రబాబు నివసిస్తుంటారే. మరి అది ప్రమాదకరం కాదా? అది నదీ జలాల పరిరక్షణ చట్టాలకు విరుద్ధం కాదా? కానీ ఇదే మీడియా అమ్మో.. చంద్రబాబు ఇంటిని వరద నీటితో ముంచుతున్నారంటూ ప్రచారం చేసింది. అమరావతి ప్రాంతంలో పెద్ద ఎత్తున ఇన్‌సైడింగ్ ట్రేడింగ్ ద్వారా భూములు కొన్న ఒక వర్గం వారు విశాఖపట్నానికి వ్యతిరేకంగా విషప్రచారం చేస్తున్నారు. అది వాళ్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం. విశాఖపట్నం కన్నా తక్కువ మట్టంలో ఉన్న నగరాలు, పట్టణాలు అనేకం ఉన్నాయి. అయినా వాటికి ఏదో అయిపోతుందని చెప్పజాలం. ప్రజలను ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి వీలుగా కథనాలు ఇవ్వడం వేరు. కావాలని భయపెట్టే రీతిలో వార్తలు ఇవ్వడం వేరు. ఒకప్పుడు ఆకాశం నుంచి స్కైలాబ్ పడుతుందని ప్రచారం జరిగింది. దాంతో అనేకమంది ఇక యుగాంతం అయిపోతుందేమోనని కంగారుపడినవారు కూడా ఉన్నారు. ఇష్టంవచ్చినట్లు ఖర్చు చేసిన అమాయకులు ఉన్నారు. తీరా ఆ స్కైలాబ్ ఆస్ట్రేలియాలో మారుమూల ప్రాంతంలో కూలిపోయింది.

పెద్ద నష్టం కూడా సంభవించలేదు. ఆ రోజులలో ఇంత సమాచార వ్యవస్థ లేదు. సాంకేతిక పరిజ్ఞానం అంతగా అభివృద్ధి చెందలేదు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. ప్రపంచంలో ఎక్కడ చీమ చిటుక్కుమన్నా మీడియా అనండి, సోషల్ మీడియా అనండి.. క్షణాలలో అందరికీ తెలిసిపోతుంది. కనుక ఎవరూ భయపడే పరిస్థితి లేదు. అందువల్ల విశాఖ ప్రాంతంలో సముద్రంలో భూకంపాలు వస్తాయని ఒక మీడియా, విశాఖ మునిగిపోతుందని మరో మీడియా వార్తలు ఇచ్చినా ప్రజలు ఎవరూ భయపడనవసరం లేదు. కేవలం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ఉన్న ద్వేషంతో ఇలాంటి కథనాలు ప్రచారం చేయడంవల్ల ఆ మీడియాకే అంతిమంగా నష్టం జరుగుతుంది.



# బాస్ లోని ముఠామేస్త్రిని కెలికిన బాబి




2020 కరోనా క్రైసిస్ మొదటి వేవ్ సమయంలోనే నాలుగు స్క్రిప్ట్ లను ఫైనల్ చేసి తనతో పని చేసే నలుగురు దర్శకులను మెగాస్టార్ చిరంజీవి పరిచయం చేశారు. అందులో కొరటాల శివతో ఆచార్య చిత్రీకరణ పూర్తయింది. ఇప్పటికే మోహన్ రాజా దర్శకత్వంలో లూసీఫర్ రీమేక్ గాడ్ ఫాదర్ (చిరు 153) ప్రారంభమైంది. తదుపరి వేదాళం రీమేక్ మెహర్ రమేష్ దర్శకత్వంలో 155వ సినిమాగా తెరకెక్కనుంది. నేడు ఈ సినిమా టైటిల్ భోళా శంకర్ అంటూ ప్రకటించారు.బాబీ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి 154 వ చిత్రంపైనా ఈ శనివారం అధికారికంగా ప్రకటన వెలువడింది. ఈ చిత్రం సముద్ర నేపథ్యంలో పూర్తి మాస్ స్టోరీతో తెరకెక్కనుందని తాజాగా రివీల్ చేసిన పోస్టర్ వెల్లడిస్తోంది. చిరంజీవి పూర్తి మాస్ అవతారంతో సర్ ప్రైజ్ ఇవ్వనున్నారు. ఎర్రటి టవల్.. బీడీ తాగుతూ.. లుంగీ ధరించిన చిరంజీవి బోట్ పై నిలబడి కనిపిస్తున్నారు. సముద్రంలో లంగర్ వేసి దొంగతనాలు చేసే బంధిపోటునే తలపిస్తున్నాడు బాస్ ని చూస్తుంటే.. పోస్ట ర్ లో చిరు ఊర మాస్ గా కనిపిస్తున్నారు. జెండాలో చిరంజీవికి ఇష్టమైన దేవుడు- హనుమంతుని ఫోటో కనిపిస్తోంది. పోస్టర్ లో ఉదయించే సూర్యుడిగా చిరు కనిపిస్తున్నారు.ఇక సముద్రంలోని బోట్ చుట్టూ కొందరు మాస్ కనిపిస్తున్నారు. వారు సముద్రంలో చేపలు పట్టడానికి వెళుతున్నారా.. ? లేక ఓడల్లో కరెన్సీని వేటాడుతారా? అన్నది అర్థం కావడం లేదు. ముఠా మేస్త్రి- ఘరానా మొగుడు- రౌడీ అల్లుడు తరహా లుక్ ఇది. నాటి రోజులను చిరంజీవి గుర్తుచేస్తున్నారు.. పూనకాలు లోడింగ్..అంటూ హింట్ ఇచ్చారు. మెగాస్టార్ చిరంజీవికి వీరాభిమాని అయిన బాబీ తన ఫేవరెట్ కోసం శక్తివంతమైన స్క్రిప్ట్ రాశారు. ఇది అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కనుంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.మెగాస్టార్ 154 కి చిరంజీవికి అనేక చార్ట్ బస్టర్ ఆల్బమ్ లను అందించిన రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. నవీన్ ఎర్నేని వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జీకే మోహన్ సహ నిర్మాత.

# భోళా శంకర్ అన్నయ్యకు రాఖీ కట్టిన మహానటి!




చెల్లెల్లందరి రక్షాబంధం.. అభిమానులందరి ఆత్మబంధం.. మనందరి అన్నయ్య జన్మదినం .. హ్యాపీ బర్త్ డే అన్నయ్యా!! .. కీర్తి సురేష్ అందమైన స్వరం చెల్లెమ్మలకు ప్రతీకగా నిలుస్తుంటే భోళా శంకర్ (చిరంజీవి) అన్నయ్యతో పాటు అందరు అన్నయ్యల తనువు పులకించేలా నేటి రక్షా బంధన్ ప్రాశస్త్యం కొన్ని సెకన్ల వీడియోలో రివీలైంది.అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ నాడే మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే కాబట్టి చెల్లెమ్మలందరి గుండెల్ని తాకేలా అద్భుతమైన ఫోటోగ్రాఫ్ తో భోళాశంకర్ టీమ్ మెస్మరైజ్ చేసింది. ఎట్టకేలకు వేదాళం రీమేక్ భోళా శంకర్లో చిరంజీవి సోదరిగా కీర్తి సురేష్ ఫైనల్ అయ్యిందని అధికారికంగా ప్రకటించారన్నమాట.చెల్లెమ్మ కీర్తి అన్నయ్య చిరంజీవి చేతికి రాఖీ కడుతూ చిరునవ్వులు చిందిస్తుంటే ఎంతో ఆప్యాయంగా ఆనందంగా చిరు ఆ చెల్లెమ్మను ప్రేమగా ధీవించిన తీరు ఎంతో ముచ్చటగొలుపుతోంది. మోషన్ పోస్టర్ రాఖీ మెగా స్పెషల్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ఫోటోగ్రాఫ్ తో పాటు చరాఖీ విత్ భోళా శంకర్ ట్యాగ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. మెహర్ రమేష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఏకే ఎంటర్ టైన్ మెంట్స్ పతాకంపై అనీల్ సుంకర- రామబ్రహ్మం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇంతకుముందే టైటిల్ ని మహేష్ లాంచ్ చేసిన సంగతి తెలిసిందే. మెగాస్టార్ కి మహేష్ ప్రత్యేకంగా బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. ప్రతియేటా తన సోదరీమణులతో రాఖీ పండుగను జరుపుకోవడాన్ని మెగాస్టార్ అస్సలు మిస్ చేయరు. నేడు (22ఆగస్టు 2021) రాఖీ పండగను పురస్కరించుకుని మెగాస్టార్ కి రియల్ లైఫ్ అక్కా చెల్లెళ్లు కూడా రాఖీలు కట్టి అన్నయ్య ధీవెనలు అందుకున్నారని తెలుస్తోంది.

## గొర్రెల కాపరితో లేడీ లాయర్ కనెక్షన్




మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ ఉప్పెన చిత్రంతో గ్రాండ్ గా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తొలి సినిమానే వైష్ణవ్ కి నటుడిగా మంచి పేరు తీసుకొచ్చింది. తొలి బ్లాక్ బస్టర్ ఇచ్చిన ఉత్సాహంలో తదుపరి సినిమాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకెళుతున్నాడు. కంటెంట్ క్వాలిటీ ఉన్న సబ్జెక్ట్ లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాడు. ప్రస్తుతం కొండపొలం అనే సినిమాలో నటిస్తున్నాడు. దీనికి స్టార్ డైరెక్టర్ క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తయ్యాయి. సినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది.ఇటీవలి క్రైసిస్ నేపథ్యంలో ఓటీటీ కి వెళ్లాలా? నేరుగా థియేటర్ లో రిలీజ్ చేయాలా అన్న సందిగ్ధతలో క్రిష్ ఉన్నట్లు తెలుస్తోంది. సినిమాపై మంచి అంచనాలు న్నాయి. ఇది కొండపొలం అనే ఓ నవల అధారంగా అదే టైటిల్ తో తెరకెక్కుతోంది. ఇందులో వైష్ణవ్ తేజ్ గొర్రెల కాపరిగా నటిస్తున్నాడు. వైష్ణవ్ పాత్రను బట్టే సినిమా ఎలా ఉంటుందన్నది అభిమానులు అంచనాకి వస్తున్నారు. క్రిష్ రియల్ మేకింగ్ మరింత వాస్తవాన్ని తీసుకొచ్చేలా ఉంటుందని సర్వత్రా ఆసక్తి నెలకొంటుంది. నవలిస్టిక్ కథల్ని తెరకెక్కించడం.. అందులో వాస్తవాల్ని కళ్లకు కట్టినట్లు చూపించడంలో క్రిష్ సిద్ద హస్తులు. ఇమేజినేటెడ్ స్టోరీనే ఎంతో అందంగా చూపిస్తారాయన.ఈ నేపథ్యంలో కొండపొలంపై అంచనాలు బాగానే ఉన్నాయి. వాస్తవానికి ఇదే వైష్ణవ్ తేజ్ తొలి సినిమాగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేసారు. కానీ అనివార్య కారణాల వల్ల ఉప్పెనతో లాంచ్ అయ్యాడు. కొండ పొలంలో హీరోయిన్ గా రకుల్ ప్రీత్ సింగ్ నటిస్తుంది. ఇందులో రకుల్ లాయర్ పాత్రలో నటిస్తుంది. రకుల్ పాత్ర ఆద్యంతం వైష్ణవ్ పాత్రకు సపోర్టింగ్ ట్రావెల్ అవుతుందని టాక్ వినిపిస్తోంది. ఆమె పాత్ర కూడా ఆసక్తిగానే సాగుతుందని యూనిట్ వర్గాల సమాచారం. ఈ చిత్రాన్ని ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తుంది.

# ఫుల్ హౌస్ ఫుల్ అంటూ బాలయ్య హంగామా!



నటసింహా నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో అఖండ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తొలి రెండు టీజర్లు బాలయ్య అభిమానుల్ని ఓ రేంజులో ఉర్రూతలూగించాయి. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. గతంలో ఇదే కాంబినేషన్ లో తెరకెక్కిన సింహా లెజెండ్ చిత్రాలు కూడా భారీ విజయం సాధంచిన సంగతి తెలిసిందే. దీంతో రెట్టించిన అంచనాలతో అఖండ విడుదల కు రాబోతుంది. ఇటీవలే చిత్రీకరణ కూడా పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అలాగే ప్రచారం కూడా ప్రారంభించడానికి యూనిట్ సమాయత్తం అవుతోంది.ఈ నేపథ్యంలో ముందుగా లిరికల్ వీడియోలతో హీటెక్కించడానికి రెడీ అవుతున్నట్లు థమన్ రివీల్ చేసారు. తొలి లిరికల్ సాంగ్ ని త్వరలోనే రిలీజ్ చేస్తున్నట్లు థమన్ ట్విటర్ ద్వారా వెల్లడించారు. ఐస్ ఫుల్.. హౌస్ ఫుల్ అంటూ బాలయ్య -థమన్ ముందుగా శ్రోతల్ని అలరించబోతున్నారు. అటుపై వరుస లిరికల్ సాంగ్స్ తో ఇదే తీరుగా రచ్చ కొనసాగించనున్నారు. ఇంతకు ముందు థమన్ ప్లేస్ లో బాలయ్యకు ఎక్కువగా పాటలు అందించింది దేవి శ్రీ ప్రసాద్. కానీ ఇప్పుడు అతని స్థానంలో థమన్ వచ్చారు. కాబట్టి బాలయ్య అభిమానుల్ని..ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకునే బాణీలు సమకూర్చి ఉంటారని తెలుస్తోంది.అలాగే గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య నటించనున్న తదుపరి సినిమాకి కూడా థమన్ సంగీతం అందిస్తున్నారు. మరోవైపు అనీల్ రావిపూడి కూడా నటసింహ తో ఓ సినిమా చేయబోతున్నారు. ప్రాజెక్ట్ ఖరారైంది. కానీ సినిమాకి టెక్నిషీయన్లు ఎవరు? అన్నది ఇంకా బయటకు రాలేదు. ప్రస్తుతం టాలీవుడ్ లో థమన్ హవా కొనసాగుతోన్న నేపథ్యంలో మళ్లీ థమన్ తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే దేవి శ్రీ ప్రసాద్ విషయంలోనూ దర్శకుడు చాలా పాజిటివ్ గా ఉన్నారు.

# 'లవ్ స్టోరీ' విడుదలకు తుది మెరుగులు




నాగచైతన్య.. సాయి పల్లవి జంటగా నటంచిన లవ్ స్టోరీ సినిమా గత ఏడాది నుండి వాయిదా పడుతూ వస్తోంది. ఎట్టకేలకు సినిమా కరోనా సెకండ్ వేవ్ తర్వాత వచ్చే నెలలో విడుదలకు రెడీ అయ్యింది. సెప్టెంబర్ 10న థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న లవ్ స్టోరీ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సెకండ్ వేవ్ తర్వాత రాబోతున్న మొదటి పెద్ద సినిమా ఇదే కావడం విశేషం. అందుకే ఈ సినిమా ఫలితంపై ప్రతి ఒక్కరు కూడా చాలా ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుండి కూడా మరో ఫిదా ఖాయం అంటూ అభిమానులు మరియు ప్రేక్షకులు చాలా నమ్మకంతో ఉన్నారు. ఇలాంటి సమయంలో విడుదల కాబోతున్న లవ్ స్టోరీ సినిమా ఏ స్థాయిలో సక్సెస్ ను దక్కించుకుంటుందో చూడాలి.లవ్ స్టోరీ షూటింగ్ పూర్తి అయ్యి చాలా రోజులే అయ్యింది. నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. సెన్సార్ కు వెళ్లాల్సి ఉంది. అయితే సినిమా ఎడిటింగ్ పూర్తి అయినా మళ్లీ సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాల విషయంలో దర్శకుడు శేఖర్ కమ్ముల మరింత జాగ్రత్త తీసుకుంటున్నాడు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సినిమా ఎక్కువ నిడివి ఉంటే జనాలు కాస్త ఇబ్బంది ఫీల్ అవుతున్నారు. సాధ్యం అయినంత తక్కువ నిడివి ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అందులో భాగంగానే ఈ సినిమాను కూడా తక్కువ నిడివి ఉన్న సినిమాగా మార్చేందుకు గాను ప్లాన్ చేస్తున్నారు.ఇప్పటికే ఎడిట్ చేసిన లవ్ స్టోరీకి మళ్లీ కాస్త ఎడిట్ ను చేసినట్లుగా సమాచారం అందుతోంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన తుది మెరుగుల పనిలో శేఖర్ కమ్ముల ఉన్నాడు. వచ్చే వారం నుండి సినిమాను జనాల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రమోషన్స్ ను మొదలు పెట్టబోతున్నారు. ఈ సినిమా తో నాగచైతన్య కెరీర్ లో బిగ్గెస్ట్ సక్సెస్ పడబోతుంది అంటూ అంతా నమ్మకంగా ఉన్నారు. ఫిదా తర్వాత శేఖర్ కమ్ముల నుండి వస్తున్న సినిమా అవ్వడంతో పాటు.. ఫిదాలో నటించిన సాయి పల్లవి ఈ సినిమాలో నటించడం వల్ల సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. సినిమాలో ఒక క్యూట్ నాచురల్ లవ్ స్టోరీ ఉందని ఇప్పటికే విడుదల అయిన టీజర్ మరియు పాటలను బట్టి క్లారిటీ వచ్చింది. కనుక సినిమా తప్పకుండా ఒక మంచి డీసెంట్ సక్సెస్ ను దక్కించుకోవడం ఖాయం అంటున్నారు.

# "సలార్" నుండి 'రాజమన్నార్' రాబోతున్నాడు !




యాక్షన్ డైరెక్టర్ 'ప్రశాంత్ నీల్' నేషనల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాబోతున్న "సలార్" నుండి ఒక స్పెషల్ అప్ డేట్ వచ్చింది. రేపు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు సలార్ నుండి 'రాజమన్నార్' రివీల్ కాబోతున్నాడు అంటూ హొంబేలె పిక్చర్స్ వారు అధికారికంగా ఒక పోస్టర్ ను రిలీజ్ చేశారు.ఇక కేజీఎఫ్ లాంటి హై వోల్టేజ్ మూవీలో కూడా ఒక స్పెషల్ సాంగ్ ను పెట్టాడు ప్రశాంత్ నీల్. ఆ సాంగ్ ను స్టార్ హీరోయిన్ 'తమన్నా' చేత చేయించిన సంగతి తెలిసిందే. ఇక ఈ సలార్ సినిమాలో శ్రుతి హాసన్ హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. కాగా ఈ ఏడాది లోపే ఈ సినిమాని పూర్తి చేయాలని చూస్తున్నాడు ప్రభాస్. అందుకే ప్రభాస్ ఈ సినిమా కోసం బల్క్ డేట్స్ కేటాయిస్తున్నాడు. కాగా కేజీఎఫ్ లాంటి హై వోల్టేజ్ మూవీ తీసిన 'ప్రశాంత్ నీల్' దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో ఈ సినిమా పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇక ఈ భారీ సినిమాకి రవి బాస్రూర్ సంగీతం అందిస్తున్నాడు అలాగే హొంబేలె పిక్చర్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com